
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 30, నవంబర్ 2024 16 పేజీలు



## 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త
ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు శ్రద్ధతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి

2లో...

## స్థానిక సంస్థల ఎన్నికలకు..
# సిద్ధం కావాలి

### నూతన సంవత్సరం ప్రారంభంలో స్థానిక ఎన్నికలు



- అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీలేదు
- రికార్డు స్థాయిలో 153లక్షల మెట్రిక్ టన్నుల వరిపంట
- రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించకపోతే కఠినచర్యలు
- పసలేని ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలు
- ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన సౌకర్యాలు

- మంత్రి ఉత్తమ్

గరిడేపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త
నూతన సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని హుజుర్‌నగర్, పాలకీడు, నేరేడుచర్ల మండలాల్లో వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. హుజుర్‌నగర్, పాలకీడు,



2 లో..



## బరితెగింపు వెనుక..
# బలమేమిటో..

2లో...

**స్పందించని ఎక్సైజ్ అధికారులు**

**మామూళ్ల చిట్టాపై కదులుతున్న డొంకలు**

ప్రభాతవార్త – చౌటుప్పల్/సంస్థాన్‌నారాయణపురం/రామన్నపేట
రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అధికారుల నెలవారి మామూళ్ల చిట్టాల వ్యహారం బయటికి పొక్కడంతో ఎక్సైజ్ సర్కిల్ శాఖ పరిధిలో పనిచేసే కొంత మంది అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అటు బెల్టు షాపుల నిర్వాహకులు, ఇటు వైన్స్ షాపుల నిర్వాహకులతో ఆమ్యామ్యాలు అందుకుని ఆ శాఖ ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటున్న ఈ రామన్నపేట సర్కిల్ పరిధిలో పనిచేసే కొంత మంది అధికారులు తమ బండారం ఎక్కడ బయట పడుతుందోనన్న తీవ్ర గందరగోళానికి గురౌతున్నారు. మీరు చేసే తప్పులను కప్పి





2 లో..

## ఆగిన మధ్యాహ్న భోజన..
# బిల్లులు

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో వడ్డించే మధ్యాహ్న భోజన నిర్వహకులకు చెల్లించాల్సిన బిల్లులు నెలల తరబడి నిలిచిపోతున్నాయి. దొరికిన చోటెల్లా అప్పులు చేసి మధ్యాహ్న భోజనాన్ని వడ్డించే ఏజెన్సీ నిర్వహకులు విద్యార్థులకు వంటలు వండించాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొంది. విద్యనభ్యసించే విద్యార్థులకు పౌష్టికాహారం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిన మధ్యాహ్న భోజన పథకానికి చెల్లించాల్సిన బిల్లులు నెలలు గడుస్తున్నా ట్రెజరీ కార్యాలయం నుంచి కదలడం లేదు. దీంతో ఫలితంగా ప్రభుతం నిర్దేశించిన మెనో ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన హోటల్‌లలో కొంతమంది ఏజెన్సీ నిర్వహకులు వండడం లేదనే ఆరోపణలు లేకపోలేదు.

### అరకొరగా మెను అమలు

- అవస్థలకు గురవుతున్న విద్యార్థులు
- జిల్లాలో పేరుకుపోతున్న బకాయిలు
- ఆందోళనలో ఏజెన్సీ నిర్వహకులు

## అందని..
# అల్పాహారం



2లో...

- అర్ధాకలితో నిరసిస్తున్న విద్యార్థులు
- దాతలు ముందుకు రావాలంటున్న అధికారులు
- మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులు
- ఇంటర్నల్ మార్కుల ఎత్తివేతతో

ప్రభాతవార్త, సూర్యాపేట

## స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నేరేడుచర్ల మండలాల్లో కార్యక్రమాల అనంతరం ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. హుజుర్‌నగర్, కోదాడు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. రెండు నియోజకవర్గాల్లో అన్ని పంచాయతీల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు విజయం సాధించి క్లీన్‌స్వీప్ కొట్టాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం విషయంలో రాజీపడేది లేదన్నారు. హుజుర్‌నగర్ ప్రభుత్వ డిగ్రి కళాశాలల్లో మెరుగైన సౌకర్యాలకోసం నివేదిక పంపాలని, వాటికి అనుగుణంగా 10 కోట్ల రూపాయల వరకు మంజూరు చేయిస్తానని తెలిపారు. హుజుర్‌నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం 11 నెలల్లో చేసి చూపించామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజాపాలన చూసి ఈర్ష్య, ద్వేషంతో ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎన్నడులేని విధంగా రికార్డు స్థాయిలో వరిపంటను రైతులు పండించారని, ఈఏడాది ఖరీఫ్ సీజన్‌లో 66.07లక్షల ఎకరాల్లో ఏకంగా 153లక్షల మెట్రిక్ టన్నుల వరిపంటను పండించినట్లు తెలిపారు.రుణమాఫికోసం 21లక్షల మంది రైతులకు 18వేల కోట్లు అందించినట్లు తెలిపారు. మిగిలిన రైతులకు రేపటి నుంచి 15రోజుల్లో రుణమాఫి చేసి పూర్తిచేయనున్నట్లు తెలిపారు.ప్రపంచస్థాయి విద్యను అందించేందుకు 25ఎకరాల స్థలంలో300 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటిడ్ పాఠశాల పనులకు శంకుస్థాపన చేశామని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సాగునీటి విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని దిక్కులా నీరు పారేందుకు కొత్త లిఫ్టులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెలరోజుల్లో లిఫ్టుల మరమ్మత్తులు పూర్తికాకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. త్వరలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు ఉన్నవారందరికి ఇక నుంచి సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి 19.90 కోట్లు మంజూరు చేయించామని, రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించకపోతే అధికారులను సస్పెండ్ చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు హుజుర్‌నగర్ నియోజకవర్గంలో 260కోట్లతో పంచాయతీ రహదారులను అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రబీ సీజన్ నుంచి రైతు భరోసా అందిస్తామని తెలిపారు. పాలకీడు మండలంలోని అలింగాపురం నుంచి గరిడేపల్లి వరకు 30 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.నేరేడుచర్ల మండలంలో60కోట్లతో చేపడుతున్న ఆర్‌అండ్‌బి,పంచాయతీరాజ్ అమృత పథకం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్‌పి సన్‌ప్రీత్ సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వంగవీటి రామారావుతో పాటు పలువురు నీటిపారుదలశాఖ, ఆర్‌అండ్‌బి అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆగిన మధ్యాహ్న భోజన బిల్లులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కాగా ఇటీవల ఏజెన్సీ నిర్వహకులకు ప్రభుత్వం వంట మనుషులకు గౌరవ వేతనంగా ప్రతినెల రూ.3వేల చొప్పున చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ వేతనాలు సైతం జిల్లాలో గత రెండు నెలలుగా నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో 661 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ... అందులో 39145 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నారు. ఇందులో 423 ప్రాథమిక పాఠశాలలు ఉండగా ... అందులో 16,777మంది విద్యాబోధన విద్యార్థులు చేస్తుండగా మధ్యాహ్న బోజనం ఏజెన్సీ నిర్వహకులకు డైట్ చార్జీలు సెప్టెంబర్ వరకు మాత్రమే చెల్లింపులు జరిగాయి. అలాగే జిల్లాలో 72 యూపీఎస్ పాఠశాలలు ఉండగా 12,730 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తుండగా వారికి కూడా డైట్ చార్జీలు ఆగష్టు వరకే చెల్లింపులు జరిగాయి. జిల్లాలో ఉన్న 166 ఉన్నత పాఠశాలలో 9638 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తుండగా ... వీరికి కూడా జూలై నెల వరకే డైట్ చార్జీలు చెల్లింపులు జరిగాయి. విద్యార్థులకు వారంలో మూడు రోజులు కోడిగుడ్డు పెట్టాల్సి ఉన్నప్పటికి గత జూన్ నెల వరకే కోడిగుడ్ల బిల్లులు ఏజెన్సీ నిర్వహకులకు అందింది. జూలై నుంచి నేటి వరకు ఏజెన్సీ నిర్వహకులకు కోడిగుడ్లబిల్లులు అందాల్సి ఉంది. అసలే దినం పనిచేస్తే పూట గడవని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులు అప్పులు చేసి మధ్యాహ్న భోజన పథకంలో వంట సామాగ్రి కొనుగోలు చేసి విద్యార్థులకు కడుపులు నింపాల్సిన వాతావరణం నెలకొంది. నెలల తరబడి నిర్వహకులకు చెల్లించాల్సిన బిల్లులు ఆగిపోతుండడంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనో ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన వంటకాలు అమ్మడం లేదన్న విమర్శలు సైతం లేకపోలేదు. వాస్తవంగా ప్రభుత్వం నిర్దేశించిన మెనో ప్రకారం సోమవారం రైస్, కిచిడి, మిక్స్‌డ్ కూరగాయలతో పాటు కొడిగుడ్డు, మంగళవారం రైస్, సాంబార్, మిక్స్‌డ్ కూరగాయలు, బుధవారం రైస్, ఆకుకూర, సాంబర్, మిక్స్‌డ్ కూరగాయలు, కోడిగుడ్డు, గురువారం రైస్, కూరగాయల బిర్యాని, మిక్స్‌డ్ కూరగాయల కూర, శుక్రవారం .. రైస్, సాంబార్, మిక్స్‌డ్ కూరగాయల కర్రీతో పాటు కోడిగుడ్డు, శనివారం .. రైస్,ఆకుకూరల సాంబార్, మిక్స్‌డ్ కూరగాయల కర్రీలతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో ఏజెన్సీ నిర్వహకులు వడ్డించాల్సి ఉంది. బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించకపోతుండడంతో మెనో ప్రకారం వడ్డించడానికి ఏజెన్సీ నిర్వహకులు ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం ప్రాథమిక విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.545పైసలు చెల్లిస్తుండగా, దానిని ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.6.99లు, యూపీఎస్ స్కూల్‌లకు రూ.8.17చొప్పున చెల్లిస్తుండగా వాటిని రూ.9.16పైసలకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కొంత ఊరట కల్పించింది. పెరిగిన మెనో చార్జీలు డిశంబర్ 1 నుంచి అమలులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా .. రాజాపేట మండలంలో పిట్టలగూడెం, సింగారం, చౌటు ప్పల్ మండలం బొర్రలగూడెం, కాగితా పురం, లింగారెడ్డిగూడెం, మందోళ్ళ గూడెం, మసీదు గూడెం, రెడ్డిబావి, ఎస్సీ లింగోటం, తాళ్ళ సిం గారం, ఎల్లగిరి, ఆరె గూడెం, జై.కేసా రం, కుంట్లగూడెం, తదితర గ్రామాల్లోని పాఠశాల లో వంటగదులు లేకపోవడంతో ఆరుబయటనే ఏజెన్సీ నిర్వహకులు వంటలు చేయాల్సిన దుస్థి తి నెలకొంది. సుమారుగా జిల్లాలో మూడు మాసాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాల్సి ఉ ఒడడంతో ఏజెన్సీ నిర్వహకులు తీవ్ర ఆందో ళన కు గురవుతున్నారు. జిల్లాలో 40 పాఠ శాలలకు వంటగదులు నిర్వహించాల్సి ఉన్నట్లు జిల్లా అధికారులు వెల్లడిస్తున్నాయి. కాగా ... జిల్లా కలెక్టర్ నాణ్యత ప్రమాణాలు లోపించకుండా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చేస్తున్న కృషి క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు ఇస్తున్న ప్పటికి ఏజెన్సీలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లింపుల ప్రక్రియ పూర్తి అవుతే మ రింత సార్థకత లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## బరి తెగింపు వెనుక బలమేమిటో..

**(మొదటి పేజీ తరువాయి..)**

పుచ్చుకోవడానికి ఇచ్చిన మాముళ్ల గుట్టు ఎలా బయటికి లీకు చేస్తున్నారని వైన్స్ షాపుల నుంచి నెల వారిగా మామూళ్లు వసూళ్లు చేసే కొంత మంది సిబ్బంది వైన్స్ షాపుల నిర్వాహకులపై తిట్ల పురానం మొదలుపెట్టినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఈ పరిస్థితి ప్రధానంగా రామన్న పేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని సంస్థాన్ నారా యణపురం, చౌటుప్పల్, రామన్నపేట మండ లాల్లో కొలకొంది. ఈ సర్కిల్ పరిధిలో సుమారు 18 వైన్స్ షాపులు కొనసాగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా ఇందులో కొంత మంది వైన్స్ షాపు నిర్వాహకులు చేసే అడ్డదారుల అక్రమ సంపాదన కక్కుర్తి ఏకంగా ఎక్సైజ్ శాఖ అధికారుల మెడకు ఉచ్చు బిగించుకునే వాతావరణం కన్పిస్తుంది. నెల వారీగా మద్యం షాపుల నుంచి మామూళ్లు వసూళ్లు చేసే ఎక్సైజ్ సిబ్బందికి ఎవ్వరి ద్వారా ఎలా అందుతున్నాయో వివరాల కూపీ లాగేందుకు అటు ఎసిబి అధికారులు, ఇటు విజిలెన్స్ శాఖ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైనట్లు విశ్వసనీయంగా తెలియ వచ్చింది. గతంలో కూడా రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం, రామన్నపేట మండలాల పరిధిలో కల్తీ మద్యంను తయారు చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఈ సర్కిల్ పరిధిలో మూడు పూలు.. ఆరు కాయలుగా కొనసాగుతున్న అక్రమ బెల్టు షాపుల్లో కొనసాగుతున్న మద్యం అమ్మకాల్లో ఏది కల్తీనో.. ఏది అసలుదో.. గుర్తు పట్టిలేకుండా అమ్మకాలు సాగిస్తున్నా బెల్టు షాపులపై కొరడా జలిపిం చడానికి స్థానిక ఎక్సైజ్ అధికారులు సహసం చేయలేకుండా పోవడం వెనుక అనేక అనుమా నాలు తావిస్తున్నాయి. నిత్యం ప్రజల ఆరోగ్యంను పీల్చి పిప్పి చేస్తున్న బెల్టు షాపులపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కులుపై కొరడా జలిపిస్తే తప్పా గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొ స్తున్న బెల్టు షాపుల ఆగడాలకు ఇప్పట్లో కళ్లెం పడే వాతావరణం దరిదారుల్లో కన్పించడం లేదు.

### రామన్నపేటలో..

మండలంలో వైన్స్ వ్యాపారుల, అధికారుల అండదండలతో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న మద్యం బెల్టుదుఖాణాలను అరికట్టడంలో సంబం దిత అధికారులు మౌనందాల్చడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్దఎత్తున అక్రమదందా నడుస్తున్నా ఎక్సైజ్ అధికారుల జాడ మాత్రం కానరావడంలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా ఈ రంగంలో రాటుదేలిన వైన్స్ దుఖాణదారులు మార్కెట్‌లో అమ్మకాలు ఎక్కువగా అవుతున్న బ్రాండ్లను బెల్టుషాపులకు తరలించడం, ఎక్కువ ధరకలిగిన మద్యం బాటిళ్ళలో చీప్‌లిక్కను నింపడం, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సిట్టిం గ్‌ల ఏర్పాటు ద్వారా వారి ఆదాయాన్ని రొజు రోజుకూ మూడుపువ్వులూ ఆరుకాయలుగా సాగిస్తున్నారు. ఇంతే కాకుండా నిష్ణాతులైన వ్యాపారులు తమ అనుభవాన్ని ఉపయోగిస్తూ తమకు అందుబాటులో ఉన్న రహస్యప్రాంతాల్లోని తోటల్లో అక్రమ మద్యం తయారీ డంప్‌ను ఏర్పాటు చేసుకుని వాటినుండి మద్యాన్ని సరఫరా చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ స్దావరంలో ఓ.సి, ఐ.బి 90 ఎం.ఎల్‌లు, క్వార్టర్ బాటిళ్ళను తయారు చేయించి డీ.సి.యం ఇతర పెద్ద,పెద్ద వాహనాల ద్వారా అర్ధరాత్రి సమయాల్లో తమకు అనుకూలమైన వైన్స్‌లలోకి సరఫరా చేసుకుంటున్నారని, ఈ అక్రమ దందాతో వారి సంపాదనకు అడ్డుఅదుపూ లేకుండా ఉందని పలువురు స్దానికులు అంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున బెల్టుషాపుల పర్వం, అక్రమసిట్టింగుల భాగోతం, కల్తీమద్యం తంతు కళ్ళముందు జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతూ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి ఈ అక్రమమద్యం దందాపై చర్యలు తీసుకుని మందుబాబుల ఆరోగ్యాలను కాపాడాలని మండలవాసులు కోరుతున్నారు.

## అందని అల్పాహారం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధనపై ప్రభుత్వము, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించారు. గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం ఫలితాలలో ముందువరుసలో ఉండాలని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం నవంబర్ 4 నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ఈసారి ఒక నెల ముందుగానే తరగతులను ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4.15 గంటల నుండి 5.15 గంటల వరకు రోజు రెండు గంటలు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత సాయంత్రం ప్రత్యేక తరగతులకు అల్పాహారము అందించడం లేదు. దీంతో విద్యార్థులు అర్థాకలి తో నిరసించి పోతున్నారు. ఆకలితోనే క్లాసులు వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు సాయంత్రం వరకు ఉంటున్నారు. మధ్యాహ్న భోజనము పెడుతున్నప్పటికీ ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా అల్పాహారము అందిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. నల్గొండ జిల్లాలో 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 217 ఉన్నత పాఠశాల లు , యాదాద్రి భువనగిరి జిల్లాలో 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వేలాదిమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు 6000 మంది ఉన్నారు. వీరంతా ప్రత్యేకతలకు హాజరవుతున్నారు. ఉన్నత పాఠశాలలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చి వెళ్తుంటారు. దాతలు ముందుకు వస్తే అల్పాహారము అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. దాతలను ముందుకు రావాలని కోరుతున్నారు. పేద విద్యార్థులకు అల్పాహారం అందిస్తే పుణ్యం వస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేసేలా ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని పాఠశాలల్లో అమలు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేయడం లేదు. ఇది ఇలా ఉండగా గత విద్యా సంవత్సరం వరకు పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్నల్ మార్కులను తీసివేస్తున్నట్లు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. 20 మార్పులు ఒక్కొక్క సబ్జెక్టుకు ఇంటర్నల్ కింద ఇచ్చేవారు. 80 మార్కులు ప్రశ్నాపత్రము ఉండేది. ఇంటర్నల్ మార్కులలో పారదర్శకత లోపించిందని ఉద్దేశంతో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వము వంద మార్కులకు ప్రశ్నలు ఇచ్చి పరీక్షలు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ఇకనుంచి ఒక్కొక్క సబ్జెక్టు పేపర్ 100 మార్కులకు ఉంటుంది. ప్రతి సబ్జెక్టులో ఇప్పటివరకు 20 ఇంటర్నల్ మార్కులు ఉండేవి. నాలుగు ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల ఆధారంగా ఈ మార్కులను వేసేవారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా మార్కులు వేసుకుంటున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వము ఇంటర్నల్ మార్కులకు స్వస్తి చెప్పింది. 24 పేజీలతో బుక్లెట్ ను విద్యార్థులకు పరీక్షల సమయంలో అందజేయనున్నారు. వంద మార్కులకు ప్రశ్నాపత్రం ఇస్తున్న నేపథ్యంలో 24 పేజీల బుక్ లెట్ అందజేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఇంటర్నల్ మార్కుల తొలగింపును అధిక శాతం మంది మేధావులు, విద్యావంతులు ఆహ్వానిస్తున్నారు. ఇంటర్నల్ మార్కులు ఇస్తున్న నేపద్యంలో విద్యార్థులు చదువు పట్ల అంత శ్రద్ధ చూపటం లేదు. 20 ఇంటర్నల్ మార్కులకు 18, 19 మార్కులు ఉపాధ్యాయులు వేసి పంపుతున్నారు. ఇక 80 మార్కులకు మరో 18 మార్కులు తెచ్చుకుంటే ఒక్కొక్క సబ్జెక్టులో ఉత్తీర్ణులు అవుతున్నారు. ప్రస్తుతము ఇంటర్నల్ మార్కుల ఎత్తివేతతో విద్యార్థులు మరింత కష్టపడి చదవాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు కూడా శ్రమించాల్సి ఉంది. ఉత్తీర్ణులు కావాలంటే సిలబస్ పై పూర్తి అవగాహన ఉండాలి. ఈ నేపద్యంలో ప్రత్యేక తరగతులను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రధానోపాధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. లేని పక్షంలో ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉంది.

## 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

10వ తరగతి ఇంగ్లీష్ మీడియం తరగతి గదికి వెళ్లి విద్యార్థుల హాజరు పట్టికపరిశీలించి ఫిజిక్స్ సబ్జక్ట్‌లో విద్యార్థుల సామర్థ్యాన్ని ప్రశ్నల దా ్వరా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనను సద్వినియోగం చేసుకొని 10వ తరగతిలో విద్యార్థులు డిస్టింక్షన్‌లో పాస్ కావడమే కాకుండా వంద శాతం ఫలితాలు వచ్చేలా చదవాలన్నారు. ఈ విషయంలో ఉపాధా ్యయులు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు, రీడింగ్ ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం పాఠశాలలో ఉన్న మధ్యాహ్న భోజన వంటగదిని పరిశీలించి వంట గది శుభ్రంగా ఉంచుకోవాలని, వంట చేసేమహిళలు శుభ్రత పాటించాలని, వంట కోసం స్వచ్ఛమైన నీటిని ఉపయోగించాలని అన్నారు. బియ ్యం , పప్పుల్లో పురుగులు ఉన్నాయో లేవో చూసిన తర్వాతనే వంట చేయాలని ఆదేశించారు. వంట గదికి గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూసుకోవాలని కోరారు. వ్యాయామ ఉపాధ్యాయుడు జనార్దన్‌రెడ్డి పాఠశాలలో శిధిలమై ఉన్న తరగతి గదుల భవనాన్ని కూల్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరగా త్వరలో అనుమతులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పా ఠశాల హెచ్‌ఎం శ్రీమతి జయప్రద, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్ ఆధ్వర్యంలో దీక్ష దివాసు కార్యక్రమం

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 29*

ఈరోజు నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని అమవీరుల స్థూపం వద్ద నందికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ నవంబర్ 29 2009 సంవత్సరంలో కెసిఆర్ గారు ఆమరణ దీక్ష కూర్చున్న రోజు కాబట్టి తెలంగాణ వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది దాంట్లో భాగంగానే ఈరోజు పైలాన్ కాలనీ అమరవీరుల స్తూపం వద్ద స్థానిక టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ అధికారం రావడం ఖాయమని అన్నారు కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతాడు అని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ జి కందగట్ల వీరయ్య రిటైర్డ్ టీఎన్జీవో అధ్యక్షులు దేశనాయక్ మూడవత్ లక్ష్మణ్ నాయక్ సల్లోజు శేఖరా చారి కాంపల్లి రామస్వామి పల్లవోల శ్రీనివాసు గాజుల రాము వేమవరం రాములు మక్కల ఏసు నరసింహ తదితరులు పాల్గొన్నారు నాగార్జునసాగర్ నవంబర్ 29ఈరోజు నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని అమవీరుల స్థూపం వద్ద నందికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ నవంబర్ 29 2009 సంవత్సరంలో కెసిఆర్ ఆమరణ దీక్ష




కూర్చున్న రోజు తెలంగాణ వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది ఈరోజు పైలాన్ కాలనీ అమరవీరుల స్తూపం వద్ద స్థానిక టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ అధికారం రావడం ఖాయమని అన్నారు కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతాడు అని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ జి కందగట్ల వీరయ్య రిటైర్డ్ టీఎన్జీవో అధ్యక్షులు దేశనాయక్ మూడవత్ లక్ష్మణ్ నాయక్ సల్లోజు శేఖరా చారి కాంపల్లి రామస్వామి పల్లవోల శ్రీనివాసు గాజుల రాము వేమవరం రాములు మక్కల ఏసు నరసింహ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 29:*

విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని, విద్యా కమిషన్ ఎక్కడ ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. శుక్రవారం హాలియాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర వ్రహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల, సంక్షేమ హాస్టల్, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నాణ్యతలేని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురవు తున్నారని వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. ఈనెల 30న నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యానికి గురవుతున్నారని ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోని పరిస్థితి ఉందని అందుచేత ఎస్ఎఫ్ఐ బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వర్షిత్, నాగరాజు, గణేష్, అంజలి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ తరలి వెళ్లిన రైతులు



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 29:** మహబూబ్ నగర్ లో ఈనెల 29 30 తేదీల్లో నిర్వహించే వ్యవసాయ ప్రదర్శనలు, రైతుల పండక్కి నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా 30వ తేదీ శనివారం మహబూబ్ నగర్ రైతు పండగ కార్యక్రమాన్ని కొత్తపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు మండల రైతు సోదరులు కార్యక్రమానికి హాజరు కావాలని అనుమల మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు.

## దీక్షా దివాస్ కు తరలిన టిఆర్ఎస్ నాయకులు

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 29:** నల్గొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని బి ఆర్ ఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. నల్లగొండకు తరలిన వారిలో మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవి నాయక్, తాటి సత్యపాల్, కౌన్సిలర్ నల్లగొండ సుధాకర్, బొల్లం రవి, సురభి రాంబాబు, వెంకటాచారి, రామలింగయ్య, ఉర్లకొండ వెంకటయ్య, శ్రీకర్ తదితర నాయకులు ఉన్నారు.



## పాము కాటుతో బాలుడు మృతి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ఇంట్లో నిద్రిస్తున్న బాలుడు పాము కరిచి మృతి చెందిన సంఘటన యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేటలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... గాజుల సిద్ధులు కుమారుడు మనీష్ (16) గురువారం రాత్రి భోజనం చేసిన తరువాత ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కరిచింది. మనీష్ తల్లిదండ్రులు విషయం తెలుసుకొని డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతి చెందిన బాలుడు భువనగిరి కృషి ఐటిఐ లో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బాలుని మృతి తో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## కరెంటు షాక్ తో ఆవు మృతి

*తుర్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త*



కరెంటు షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దాసరి మల్లమ్మకు చెందిన ఆవు తన వ్యవసాయ బావి వద్ద ఉన్న ట్రాన్స్ఫారం వద్ద మేస్తుండగా కరెంటు షాక్ తగిలి మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి మల్లమ్మ ఆవు చనిపోవడంతో 80 వేల రూపాయల నష్టం వాటిల్లిందని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు కోరారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చింతపల్లి, 29నవంబర్, ప్రభాతవార్త:**



రోడ్డుపై నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చింతపల్లి సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఘుడియగౌరారం గ్రామానికి చెందిన చెట్టిమళ్ల వెంకటయ్య ,వెంకటమ్మ దంపతుల కుమారుడు చెట్టిమళ్ల విక్రమ్ కుమార్(20) గురువారం రాత్రి మండలం కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో కుటుంబ సర్వే ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ద్విచక్రవాహనంపై వస్తుండగా, మార్గమధ్యలో డిజిల్ లేక నిలిపి ఉంచిన ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో విక్రమ్‌కుమార్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మండలంలోని మాల్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కారు ఢీకొని వ్యక్తి మృతి

*అనంతగిరి నవంబర్ 29(ప్రభత వార్త):*



కోదాడ టూ ఖమ్మం జాతీయ రహదారిపై కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోనీ శాంతి నగర్ గ్రామ శివారులో గల శ్రీ వెంకటరమణ రైస్ మిల్ వద్ద లక్కవరం గ్రామానికి చెందిన పనితీ ఏలేసు (65) రోడ్డు దాటు తుండగా కోదాడ నుండి ఖమ్మం వెళ్తున్న కారు ఢీకొని పనితీ ఏలేసు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు కు భార్య,కొడుకు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడు కొడుకు తిరుపతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై లింగారెడ్డి తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్ పై గడ్డి దగ్ధం

### చాకచక్యంగా వ్యవహరించిన రైతు తృటిలో తప్పిన ప్రమాదం

**అనంతగిరి నవంబర్ 29 ప్రభాత వార్త:** గడ్డితో వెళ్తున్న ట్రాక్టరుకు విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గొండ్రియల గ్రామానికి చెందిన మల్లెల అప్పయ్య రైతుకు గడ్డిని ట్రాక్టరుపై వేసుకుని గ్రామంలోకి వస్తుండగా మార్గం మధ్యలో గ్రామలోకి రాగానే విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్ ట్రక్కు పై ఉన్న గడ్డికి తాకడంతో మంటలు వ్యాపించి వరిగడ్డి దగ్ధమైంది. ఈ విషయాన్ని గ్రహించిన రైతు అప్పయ్య చాక చాక్యంగా వ్యవహరించి ఎవరూ లేని ఖాళీ స్థలానికి ట్రాక్టర్ టక్కును తీసుకెళ్లి వది లేయడంతో వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది, ఇలా చేయటం వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. గ్రామంలో ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో రూ.10 వేల విలువైన గడ్డి దగ్ధమైందని బాధితుడు అప్పయ్య తెలిపాడు.

## జైకేసారంలో జీవితంపై విరక్త చెంది వృద్ధుడు ఆత్మహత్య

*చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం కేసారం గ్రామానికి చెందిన సల్వాది శంకరయ్య(65) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన సంఘటన వివరాలు మీడియాకు వెలిపారు. అనారోగ్య సమస్యలు, వృద్ధాప్యం వెరసి జీవితంపై విరక్తి చెంది విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని కుమారుడు సల్వాది వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SAPAVATH BHARATHI W/O Late SAPAVATH BALAJI As per Passport No.Y7397587, Residing At 2-132, Jethya thanda, Bogguladona Post, Gundlapally Mandal Nalgonda Dist. my deceased husband name was Sabavath Balu, Which was mention in my Adhar Card No: 584256794154 And his name mention as SABAVATH BALOJI as per Death Certificate No: 66419903 Hence i am requesting the Concerned authorities the a bove mentioned three names SABAVATH BALU, BALAJI SAPAVATH and SABAVATH BALOJI are pertaining to my husband only, all the three names are one and same as per Affidavit no-39AA688606 Dt-23/11/2024 for all future purposes.
(Ro.No.32817)

★ I, SAPAVATH BHARATHI As per Passport No.Y7397587 W/O Late SABAVATH BALU Residing At 2-132, Jethya thanda, Bogguladona Post, Gundlapally Mandal Nalgonda Dist, I have Changed my Name to SABAVATH BHARATHI As per Adhar Card No: 584256794154 also Pan Card No: NAIPS8757R and As per Affidavit No-39AA688607 Dt-23/11/2024 for all future purposes.
(Ro.No.32805)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# టాలెంట్ టెస్టులో ప్రతిభను చాటుకోవాలి



*నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త.*

శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా దశరథ ఫౌండేషన్ వారి సహకారంతో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం నడిగూడెం మండల శాఖ పక్షాన నిర్వహించినటు వంటి గణితం టాలెంట్ టెస్ట్ శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుమతి ప్రధానోత్సవానికి నడిగూడెం మండల విద్యాధికారి బాజా ఉపేందర్ రావు సిరిపురం ప్రధానో పాధ్యాయులు డర్రా ఉపేందర్ ,నడిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దశరథ ఫౌండేషన్ తరపున జి రామదాసు జెడ్ పి హెచ్ ఎస్ రామాపురం, తెలంగాణ గణిత ఫోరం నడిగూడెం మండల బాధ్యులు ప్రకాష్ రెడ్డి , శ్రీదేవి చైతన్య మరియు వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగినది. ఈ టాలెంట్ టెస్ట్ నందు తెలుగు మీడియం నుండి మొదటి బహుమతి తి రాము జెడ్పిహెచ్ఎస్ రత్నవరం, రెండవ బహుమతి రీ లోకేష్ జడ్పీహెచ్ఎస్ రత్నవరం, మూడో బహుమతి లీ త్రివేణి జెడ్పిహెచ్ఎస్ వల్లా పురం, ఆంగ్ల మాధ్యమం నుండి శీరీ నజ్మీన్ జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ నడిగూడెం, రెండవ బహుమతి లీ సురేష్ జడ్.పి.హెచ్.ఎస్ సిరిపురం మూడో బహుమతి శీరీ రేష్మ జెడ్పిహెచ్ఎస్ సిరిపురం, గురుకుల పాఠశాల నుండి మొదటి బహుమతి దీ సాయి రిషిత తెలంగాణ గురుకుల పాఠశాల నడిగూడెం, రెండవ బహుమతి రీ ఐశ్వర్య తెలంగాణ మోడల్ స్కూల్ కరివిరాల, మూడో బహుమతి వి హిర్మ బిందు తెలంగాణ గురుకుల పాఠశాల నడిగూడెం, ఎంపిక కావడం జరిగినది వారికి బహుమతి ప్రధానం చేస్తూ వక్తలు వారి ప్రతిభను అభినందించారు.

## దేశ చరిత్రలో రెండు సార్లు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కింది

అనంతగిరి పిఎసిఎస్ చైర్మన్ డేగ బాబు



**అనంతగిరి నవంబర్ 29 ప్రభాత వార్త:** దేశ చరిత్రలో ఏకకాలంలో రెండవసారి రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి,నేడు రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అండగా రుణమాఫీ చేశారని అనంతగిరి పిఎసిఎస్ చైర్మన్ డేగ బాబు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా రైతే రాజు రైతు పండుగను మండల కేంద్రంలోని పిఎసిఎస్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం చైర్మన్ డేగ బాబు మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో రైతు రుణమాఫీ తో పాటు,రైతు భరోసా ఇచ్చి దేశంలో ఎక్కడా ఎవరూ చేయలేని సాహసం కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యం అయిందని,రైతు కళ్ళలో ఆనందం నింపడానికి,రైతులు సంక్షేమం కోసం,రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సత్యనారాయణ,కరిష దాసు, శాసయ్య, నాయకులు ముత్తినేనీ కోటేశ్వరరావు, డేగ కొండయ్య, మాదాసు రాంబాబు, సత్యానంద్, అప్పారావు, రైతులునరసయ్య, అంజయ్య కోటేశ్వరరావు, అంతయ్య, లక్ష్మీనారాయణ, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే గణితం పట్ల పట్టు సాధించాలి



*కోదాడ నవంబర్ 29 ప్రభాతవార్త:*

విద్యార్థి దశ నుండే విద్యార్థులు గణితం పట్ల పట్టు సాధించాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించి అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాత్స్,సైన్సు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో పరీక్షలను, వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహిస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు గమనించి అన్నింటిలోనూ పాల్గొని ప్రతిభను మెరుగు పరుచు కోవాలని సూచించారు.ఇటువంటి ప్రతిభ పోటీ పరీక్షలు విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు.ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల గణితం ఫోరమ్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి జీవని సీనియర్ గణిత ఉపాధ్యాయులు ధన మూర్తి, పాండురంగ చారి, ఖాజా మీయా, శ్రీనివాసరావు, శైలజ, మోతిలాల్, రామ్మోహన్ రావు, గణిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కోదాడ మండల స్థాయిలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో హనుమంతరావు, జడ్.పి.హెచ్.ఎస్ కూచిపూడి ప్రథమ స్థానం , సిద్దికా భాను జడ్పీహెచ్ఎస్ బాలికలు కోదాడ ద్వితీయ స్థానం, వెంకటేష్ జడ్.పి.హెచ్.ఎస్ గుడిబండ తృతీయ స్థానం, తెలుగు మీడియం విభాగంలో ఫౌజియ జడ్.పి.హెచ్.ఎస్ ద్వారకుంట ప్రథమ, రాధా శ్రీ జడ్పిహెచ్ఎస్ టీబి పాలెం ద్వితీయ, చరణ్ జడ్పీహెచ్ఎస్ బాలాజీ నగర్ తృతీయ స్థానంలో నిలిచారు.

## మెనూ సక్రమంగా అమలు చేయాలి



**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం జిల్లా ఫారెస్ట్ అధికారి, మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ తనిఖీ చేశారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. భోజన పథకం బిల్లులు పెండింగ్లో ఉన్నట్లు ఏజెన్సీ సభ్యులు అధికారులకు తెలిపారు. పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వహణపై దృష్టి సారించాలని, మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త.** కార్తీక మాసంలో భాగంగా స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆకాశ దీపోత్సవం కార్యక్రమం ఘనంగా భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు.. సిరిపురం, రత్నవరం, వేణు గోపాలపురం, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో ఆలయాల్లో ఆకాశ దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

## సిపిఎం సభకు తరలిన పార్టీ శ్రేణులు

**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త.** సూర్యాపేట లో శుక్రవారం జరిగిన జిల్లా సిపిఎం బహిరంగ ఆ పార్టీ నాయకులు మండలం నుంచి తరలి వెళ్లారు. గ్రామ వీధుల గుండా ర్యాలీ చేపట్టి తరలి వెళ్లారు.సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు కోరుట్ల శ్రీనివాస్ వైఎస్ ఎంపిపి, బీరవెల్లి సుధాకర్ రెడ్డి,ఎస్కె లతీఫ్ బాబు,రేఖ తిరుపయ్య, కన్నబోయిన సైదులు, సంపత్ పిచ్చయ్య, అనంతల కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు తరలి వెళ్లారు.





## డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సేవలు అభినందనీయం



**కోదాడ నవంబర్ 29 ప్రభాతవార్త :**డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నిరంజన్ సేవలు అభినందనీయమని సూర్యాపేట డిఎంహెచ్వో కోటాచలం పేర్కొన్నారు శుక్రవారం స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నిరంజన్ పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమన్నారు ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ జీవితకాలంలో చేసే సేవలు పదవీ విరమణ అనంతరం సైతం గుర్తుండిపోయే విధంగా చేయాలన్నారు నిరంజన్ తన సర్వీసులో అందించిన సేవలు అభినంద నీయమన్నారు అనంతరం డాక్టర్ నిరంజన్ ను ఆయన తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎం సుదర్శన్, యాతాకుల మధుబాబు లతో కలిసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి భాస్కర్ రాజు, భూతరాజు సైదులు, చెరుకు యాదగిరి, ఇందిరాల రామకృష్ణ ,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గణితంలో రాణించాలి



**మునగాల నవంబర్ 29 ప్రభాతవార్త** విద్యార్థులు గణితంలో రాణించాలని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . అనంతరం తెలంగాణ మాథ్స్ ఫోరమ్ (గిలీనీ) ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిపిన మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు పోటీ తత్వంలో ముందు ఉండాలన్నారు. టాలెంట్ టెస్ట్ రెసిడెన్షియల్ విభాగంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (మునగాల నెమలి పురి ) లో చదువుతున్న తి. సిద్ధూ (పదవ తరగతి ) ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయిలో పోటీ లకు ఎంపికైనట్లు చెప్పారు. బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి మాథ్స్ టీచర్ జె. వెంకటరమణ, రాంబాబు, నరేష్. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వంటను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**మునగాల నవంబర్ 29 ప్రభాతవార్త** మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట తీరును బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే భోజనం విద్యార్థులు అనారోగ్యానికి గురికావడానికి రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంమే కారణమని అన్నారు. విద్యార్థుల మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు భోజనంలో పురుగులు వస్తున్నాయని తద్వారా తము ఆనారోగ్యానికి గురవుతున్నామని తెలపడం జరిగింది. తక్షణమే బాధ్యతగా కాంగ్రెస్ నాయకులు మధ్యాహ్న భోజనం బియ్యం పంపిణీలో చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మునగాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్పి రామయ్య, చీకటి శీను, నవీన్ రెడ్డి, వసంత కుమార్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సదస్సుకు బయలుదేరిన రైతులు

పెద్దవూర, నవంబరు 29 ప్రభాతవార్త:



మహబూబ్‌నగర్‌లో జరిగే రైతుల పండుగ అవగాహన సదస్సుకు పెద్దవూర మండల రైతులు, వ్యవసాయ అధికారులు ఏవో సందీప్ రెడ్డి, ఏఈవో మధుకర్ శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతు పండుగ సదస్సు వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బయలుదేరి వెళ్లిన వారిలో బోయ నరేందర్ రెడ్డి, కర్నాటి మునిరెడ్డి, కోట అంజి, మార్కెట్ డైరెక్టర్ గుండెబోయిన లక్ష్మయ్య యాదవ్, కల్లూరి శశిపాల్ రెడ్డి, రేపాకుల సాయికుమార్ యాదవ్, పెండ్యాల రామరావు, జెనిగల రామయ , రెడ్డి వెంకటేశ్వర్లు, ఎరుకల వెంకటయ్య, వేణు, లాలు నాయక్, కొట్టా రమేష్ యాదవ్, మోతీలాల్, వెంకటయ్య, ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నాంపల్లి,29నవంబర్,ప్రభాతవార్త:



నాంపల్లి మండలంలోని దేవత్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందారపు వెంకటయ్య స్వగృహంలో వారి కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సామాజిక రుగ్మతలను పారద్రోలవచ్చు

నార్కట్‌పల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త



ఉన్నతమైన విద్యతోనే సామాజిక రుగ్మతలను పారద్రోలవచ్చని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకుని ముందుకు సాగాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. ఎంజియు నుండి మొట్టమొదటి పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ అందుకున్న డా॥కొనసోజు రవిచంద్రను శుక్రవారం తన కార్యాలయంలో కలుసుకుని అభినందనలు తెలిపారు. ఎంజియులో కామర్స్ విభాగంలో అధ్యాపకునిగా పని చేస్తున్న రవిచంద్ర తెలంగాణలోని నూతనంగా ఏర్పాటైన నాలుగు యునివర్సిటీల్లో మొట్టమొదటి పోస్ట్ డాక్టోరల్ రీసర్చ్ స్కాలర్‌గా చేరడంతో పాటు ఐసిఎస్ఎస్ఆర్ 2024-25 ఫెలోషిప్‌కు ఎంపికయ్యారని తెలిపారు. పేదరికం సృష్టించిన అవాంతరాలను అక్షరాలతో ఒక్కొటిగా అధిగమిస్తూ తల్లిదండ్రులు గురువుల ప్రోత్సాహన్ని అందిపుచ్చుకుని డాక్టరేట్ పట్టా అందుకోవడమే కాకుండా నేడు మరో అడుగు ముందుకేసి పలువురికి ఆదర్శంగా నిలివారని , రెండేళ్ళ కాలంపాటు చేసే పరిశోధన ద్వారా నల్లగొండ మరియు వరంగల్ జిల్లాల్లో పర్యాటక రంగానికి గల అవకాశాలను విశ్లేషించనున్నారని తెలిపారు. పర్యాటక రంగంలో అనారమైన అవకాశాలు ఉన్నట్లు నల్లగొండ మరియు వరంగల్ జిల్లాల్లో చారిత్రక ప్రదేశాలకు నెలవై ఉన్న నేపధ్యంలో ఈ రంగంలో వ్యాపార అవకాశాలపై పరిశోధనలు జరగడం అవసరం అన్నారు. విశ్వవిద్యాలయ అధికారులు అచార్య ఆకుల రవి, కామర్స్ విభాగం అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## మంత్రి ఉత్తమ్‌తో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాటా మంతీ

- నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరిన శ్రీనివాస్
- త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలపై చర్చ
- హుజూర్‌నగర్‌లో చర్చగా మారిన వారి ఇద్దరి కలయిక



**హుజూర్‌నగర్ టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త** శుక్రవారం హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ హెలికాప్టర్‌లో ప్రత్యేకంగా కూర్చుని ముచ్చటించటంతోపాటు మంత్రి వెంట హెలికాప్టర్‌లో మహబూబ్‌నగర్‌కు అనంతరం హైద్రాబాద్‌కు కలిసి వెళ్లడం హుజూర్‌నగర్‌లో చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా రాబోయే స్థానిక గ్రామ పంచాయితీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల గూర్చి ప్రత్యేకంగా దొంతగాని శ్రీనివా స్‌తో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చర్చించినట్లు తెలిసింది. ఈసారి స్థానిక ఎన్నికల్లో సమర్థవంతమైన, ప్రజలకు అందు బాటులో ఉండే నేతలకు మాత్రమే పోటీ చేసే ఒదుకు పార్టీ టిక్కెట్లు ఇవ్వాలని శ్రీనివాస్ మంత్రి ఉత్తమ్‌ను కోరారని ఆయన సన్నిహితులు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున నామినేటెడ్ పదవుల్లో కో దాడలో కొంత మందికి అవకాశం ఇచ్చారని, బిసి నేతనైన తనకు హుజూర్‌నగర్ ప్రాంతం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏదైనా నామినేటెడ్ పదవిలో అవకాశం క ల్పించాలని దొంతగాని శ్రీనివాస్ ప్రత్యేకంగా మంత్రి ఉత్తమ్‌ను కోరినట్లు పలువురు ఆయన సన్నిహితులు పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

..లింగంపల్లి వెంకటయ్య



**చింతపల్లి,29నవంబర్,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రజా విజయోత్సవం, రైతు పండుగ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో 6వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన వరి వంగడాలను 20 టన్నుల వరకు అందించామన్నారు 780టన్నుల యూరియా280 టన్నుల కాంప్లెక్స్ ఎరువులను రైతులకు సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. 524 మంది రైతులకు సుమారు 4 కోట్ల రూపాయలను రుణమాఫీ చేసినట్లు తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఈవో ఎం.రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిగా విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలి

ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు

**అనంతగిరి నవంబర్ 29 (ప్రభాత వార్త):** ప్రతీ విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని గణితంలో పట్టు సాధించాలని ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రాల్లోని ఎమ్మార్సీ కార్యాలయంలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా దశరథ మెమోరియల్ సహకారంతో తెలంగాణ అనంతగిరి గణిత ఫోరం అనంతగిరి ఆధ్వర్యంలో మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను జడ్పీహెచ్ఎస్ గొండ్రియల విద్యార్థులు, తెలుగు మీడియం విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను జడ్పీహెచ్ఎస్ పాలవరం విద్యార్థులు, గురుకుల విభాగంలో ఎం జె పి అనంతగిరి ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు విజేతలకు మెమొంటోలు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ డిసెంబర్ నెలలో జరగబోయే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు శేఖర్, సుజాత, వెంకటయ్య, సలీమా, లక్ష్మీ నరసయ్య, జయ, గణిత ఉపాధ్యాయులు బాలరాజు నాగేశ్వరరావు, హరనాథ్, ఇందిర, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

**కోదాడ నవంబర్ 29 ప్రభాతవార్త.:** డిసెంబర్ మూడవ తేదీన స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి విశ్రాంత ఉద్యోగుల విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర బాధ్యులు రావెల సీతారామయ్య పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక పెన్షనర్ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల కమ్యూటేషన్ కాలపరిమితిని కోర్టు ద్వారా ప్రభుత్వం పై పోరాడి 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల 3 నెలలకి పూర్తయ్యే విధంగా రాష్ట్ర సంఘం రాజీలేని పోరాటం చేసి సాధించుకున్నామని ఈ విధానంతో ఎంతోమంది పెన్షనర్లకు ఆర్థికంగా లబ్ది చేకూరుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందని పెన్షనర్ల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ప్రతి ఒక్కరు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి రఘు వరప్రసాద్, జిల్లా కార్యదర్శి కె విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## చెరువుగట్టు శివాలయంలో గంగాధరస్వామికి అన్నాభిషేకం పూజలు

**మునగాల నవంబర్ 29 ప్రభాతవార్త** కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం నందు పార్వతి గంగాధర సమేత పరమశివునికి శుక్రవారం ఆలయ పురోహితులు అన్నాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పార్వతీదేవికి అన్ని రకాల కూరగాయలతో ప్రత్యేకంగా శాకంబరి దేవి అలంకారం చేసి పార్వతి సమేత గంగాధర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .శివపార్వతులు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది, దేవాలయంలో గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ పురోహితులు వారణాసి బుజ్జి రామయ్య శాస్త్రి, వారణాసి కిషోర్ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పరమశివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో భక్తుల నుండి అనాభిషేకం కోసం బియ్యం దానంగా స్వీకరించి అట్టి బియ్యంతో అన్నాన్ని తయారు చేసి స్వామివారికి అనాభిషేకం నిర్వహించడం జరుగుతుందని, తద్వారా గ్రామంలో ప్రజలందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఎవరికీ అన్నానికి కొదవ లేకుండా స్వామివారి ఆశీస్సులు లభిస్తాయి అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వాస శ్రీనివాసరావు, ఆలయ పురోహితులు వారణాసి బుచ్చి రామయ్య శాస్త్రి, శ్రీవారణాసి కిషోర్ శాస్త్రి, వారణాసి శంకర్, వెంకటేశ్వర్లు భక్తులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన సంబరాలు

**...రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**...కుంభం శ్రీనివాస్‌రెడ్డి**



**మునుగోడు,29నవంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం మేరకు సహకారశాఖ కమీషనర్ ఆదేశాలననుసరించి మునుగోడు మండలంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు,ఎన్‌డిసిసి బ్యాంక్ జిల్లా అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో 3.76 కోట్ల స్వల్పకాలిక రుణాలు ఇవ్వడం జరిగిందని,మండలంలో రైతులకు సమృద్ధిగా ప్రభుత్వ ధరల ప్రకారం 2.00 కోట్ల ఎరువులు అమ్మకాలు జరిపినట్లు పేర్కొన్నారు.ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 5 కేంద్రాల ద్వారా 14,596 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి 3కోట్ల 30లక్షల 62వేల 720 రూపాయలను రైతుల ఖాతాలలో నిధులు జమచేయడం జరిగిందన్నారు.అదేవిధంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని,రుణమాఫీ పథకంద్వారా 46కోట్ల రుణమాఫీ ప్రభుత్వం నుండి 366 మంది రైతుల ఖాతాల్లో జమచేసి తిరిగి 3.76 రుణాలు అందించినట్లు ఆయన తెలిపారు.ముందు ముందు సహకార బ్యాంకుల ద్వారా రైతులకు అన్ని విధాల సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వంనుండి రుణమాఫీ కానీ రైతులకు సంఘం తరుపున 225 మందికి రూ.175 లక్షలు డిసెంబర్‌లో ప్రభుత్వం అందిచనున్నట్లు తెలిపారు.నూతన సభ్యులకు సంఘం ద్వారా పెట్టుబడుల నిమిత్తం 50 లక్షల నిధులు కేంద్ర బ్యాంకు నుండి మంజూరుచేయడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు దుబ్బ గోపాల్,జిట్టగొని యాదయ్య, సింగం వెంకన్న,మేకల మల్లయ్య,మార్త మోహన్‌రెడ్డి, మధురబోయిన యాదయ్య,కుతాటి భిక్షమయ్య,పెరమాళ్ల కృష్ణమ్మ,మాజి ఎంపిటిసిలు ,మాజి సర్పంచులు,సెక్రటరీ,సంఘ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.




## ఎంఎస్‌పి నూతన కమిటీ అధ్యక్షునిగా ఆకారపు యేసు

**చండూరు రూరల్,29నవంబర్,ప్రభాతవార్త:**



చండూరు మండల ఎంఎస్‌పి నూతన కమిటీ అధ్యక్షునిగా కస్తాల గ్రామానికి చెందిన ఆకారపు యేసును శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెర్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ,జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలంమాది, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ, వివిధ గ్రామశాఖ అధ్యక్షులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# బాలికల వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**

**భోజనంలో నాణ్యత లేదంటూ ఏజెన్సీ నిర్వాహకులపై మండిపాటు**





**మునుగోడు,29నవంబర్,ప్రభాతవార్త:** మునుగోడు పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల వసతి గృహాలను మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా అన్నం ,కూరలను పరిశీలించారు.అన్నం మాడిపోవడం, కూరలు, సాంబారు నాసిరకంగా ఉన్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మెస్ చార్జీలు పెంచినప్పటికీ భోజనంలో నాణ్యత లేదంటూ ఏజెన్సీ నిర్వాహకులపై మండి పడ్డారు. పాలు పెరుగు ఎక్కడినుండి వస్తున్నాయని ఆరా తీశారు. విద్యార్థులకు అందించే భోజనం శుచి శుభ్రతలతోపాటు నాణ్యత పాటిస్తూ నిర్వ హించాలని, భోజనం నాసిరంగా ఉంటే సహించేదిలేదని హెచ్చరించారు. హాస్టల్‌లో ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థినిలకు వడ్డించి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజం పెడుతున్నా లేదా అని విద్యార్థినిలను అడిగారు. మరోమారు తాను హాస్టల్‌కి వస్తానని ,భోజనంలో నాణ్యత లేకపోతే ఊరుకోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ,తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరికీ కనీస అవసరాలు కల్పించాలని వినతి

**మర్రిగూడ,29నవంబర్,ప్రభాతవార్త:**



జైభీమ్ రాష్ట్ర కమిటీ ఆదేశాలమేరకు శుక్రవారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట అన్ని వర్గాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.పేద మధ్యతరగతి వర్గాలైన బిసి,ఎస్సీ, ఎస్టీ, ఈబిసి వర్గాల ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు 5డిమాండ్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం డిప్యూటి తహసీల్దార్ తారకరామన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరి మహారాజ్, వినోద్, సుధాకర్, జగన్, సురేష్, నరేందర్, రాజు,రమేష్,నర్సింహ,సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు

**చండూరు,29నవంబర్,ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ,ఎన్డీసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ నేతృత్వంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు పండుగను శుక్రవారం చండూరులో నిర్వహించారు.రైతుపండుగ కార్యక్రమాలు శుక్రవారం నుండి శనివారం వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ సంఘంలో 280 మంది అర్హులైన రైతులకు 1కోటి 90లక్షలు రుణమాఫీ జరిగిందని, మిగతా రుణమాఫీ వ్యవసాయ అధికారులు చేసిన కుటుంబ నిర్ధారణలో 2 లక్షలకు పైబడి ఉన్న రుణాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకుగాను 500రూపాయల బోనస్‌ను ఇవ్వడం ద్వారా రైతులకు మేలు చేస్తుందని,రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన రైతులందరికి సంవత్సరానికి 15వేలు చెల్లింపుతోపాటు,కౌలు రైతులకు 12వేలు చెల్లించడం ద్వారా రైతు పెట్టుబడికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.పంట నష్టపోయిన రైతులకు 30 రోజుల్లోగా బీమా డబ్బులు చెల్లించడం జరుగుతుందని, వ్యవసాయానికి అవసరమైన వస్తువుల కొనుగోలుపై జిఎస్టీ తొలగించి రైతులను ఆర్థికంగా ఆదుకోవడం జరుగు తుందని ,వానాకాలం సీజన్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మండలంలో ఇప్పటివరకు 25వేల క్వింటళ్ల ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు , వి త్తనాలు సంఘం నందు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయిని తెలిపారు.శనివారం రైతు పండుగ మహసభ మహబూబ్‌నగర్‌జిల్లాలోని అమిస్తాపూర్‌లో జరుగు తుందని రైతులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.ఈ రైతు పండుగ సమావేశంలో ఎఫ్ఎస్‌సిఎస్ చండూరు ఉపాధ్యక్షుడు,పాలక వర్గ సభ్యులు, సంఘం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఫ్రిజ్ చేసిన అకౌంట్‌లను రిలీజ్ చేయాలి

**..ఎమ్మెల్యేకు విన్నవించిన యాదవ సోదరులు**



**నాంపల్లి,29నవంబర్,ప్రభాతవార్త:** గత టీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన పొరపాట్లు ఇప్పటికీ వెంటాడు తూనే ఉన్నాయి. మునుగోడు నియోజక వర్గంలో గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా గొల్ల కురుమల వ్యక్తిగత బ్యాంకు ఎకౌంట్ లలో డబ్బులు జమ చేసింది గత ప్రభుత్వం. కాగా కొంత మంది అకౌంట్‌లను ఫ్రిజ్ చేశారు అధికారులు.అప్పటినుండి ఇప్పటి వరకు అకౌంట్‌లను రిలీజ్ చేయకపోవడంతో యాదవ సోదరులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ, పత్తి ,ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులు వ్యక్తిగత బ్యాంకు అకౌంట్ ఫ్రీజ్ ఉండటంతో జమ కాకపోవడంతో శుక్రవారం విషయం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ,ఫ్రీజ్ అయిన అకౌంట్‌లను రిలీజ్ చేయించాలని కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో ఈ విషయంపై ఫోన్‌లో మాట్లాడారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే రిలీజ్ చేయిస్తానని హామీ ఇవ్వడంతో యాదవ సోదరులు రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాలల సింహగర్జన గోడ పత్రిక ఆవిష్కరణ

**చింతపల్లి,29నవంబర్,ప్రభాతవార్త:** డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జన గోడపత్రికను మండల పరిధిలోని గొల్లపల్లి, ఉప్పరపల్లి గ్రామాలలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ గాదరి జంగయ్య శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు నాయకులందరూ అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి నల్లవెల్లి సంజీవ,మండల కోకన్వీనర్ గెంటెల ఆంజనేయులు,సింగర్ కూన యాదయ్య, గోరటి సాలయ్య, మహేందర్, వెంకటయ్య, రమేష్,జక్కుల కుమార్,జక్కుల అంజయ్య, జక్కుల మహేష్,కూన శ్రీరాములు,కూన కృష్ణయ్య, కూన సత్తయ్య,కూన యాదయ్య, నరసింహ, కూన వెంకటయ్య,కూన నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరిగే రైతు పండుగ మహాసభను జయప్రదం చేయాలి

: డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి



**కేతేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు పండుగ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేతేపల్లిలో నవంబర్ 28 2024 నుండి నవంబర్ 30 2024 వరకు రైతు పండుగ నిర్వహించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ సంఘంలో రైతులకు 380 మంది రూ. 2,01,63,494 రెండు కోట్ల ఒక లక్ష అరవై మూడు వేల నాలువందల తొంభైనాలుగు రూపాయలు రుణమాఫీ అవడం జరిగింది. మిగతా రూపాయలు వ్యవసాయ అధికారులు చేసిన కుటుంబ నిర్ధారణలో రూ. 2లక్షలకు పైబడి ఉన్న రుణాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉన్నది. తెలంగాణ ప్రభుత్వము సనానల గాను వడ్లు కొనుగోలు క్వింటాకు రూ. 500బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు మేలు చేయడం జరుగుతున్నది. రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ. 15వేలు చెల్లింపు మరియు కవులు రైతులకు రూ. 12వేలు చెల్లించటం ద్వారా రైతులకు పెట్టుబడికి ఎంతో మేలు జరుగుతున్నది. అంతేకాకుండా రైతు భీమా ద్వారా పంట నష్టపోయిన రైతులకు బ్యాంక్ ఖాతా ద్వారా 30రోజుల్లో భీమా డబ్బులు బదిలీ చేయడం జరుగుతుంది. వానాకాలం సీజన్‌లో ఇప్పటి వరకు 1300 రైతులకు గాను 80వేల క్వింటాల ధాన్యం కొనుగోలు చేసి రైతు ఖాతాలో రూ. 18కోట్లపై చిలుక డబ్బులు జమ చేయడం జరిగింది. రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు మరియు విత్తనాలు మా సంఘం నందు ఎల్లప్పుడూ అందుబాటులో కలవు తేది నేడు జరిగే రైతు పండుగ మహాసభ స్థలం అమిస్తాపూర్ జిల్లా మహబూబ్‌నగర్ నందు రైతులు అందరూ స్వచ్ఛదంగా పాల్గొనాలని రైతులకు కోరారు. రైతు పండగ సమావేశంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం వెంటనే ఇవ్వాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త*




తెలంగాణలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనాలను వెంటనే చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పదివేల వేతనం అమలుపర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి కార్మికులు అనేక అప్పులు తెచ్చి ఎదురు పెట్టుబడి పెట్టి రుచికరమైన వంటలు చేసి విద్యార్థులకు అందిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలను చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతన్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జిని పెంచి ఒక్కొక్క విద్యార్థికి స్లాబ్ రేటు రూ. 25/- రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం గుడ్లను అంగన్వాడి కేంద్రాల మాదిరిగా సరఫరా చేయాలని ప్రభుత్వం ఇచ్చే గుడ్డు ధర ఐదు రూపాయలు ఉంటే మార్కెట్లో ఏడు రూపాయలకు దొరుకుతుందని కార్మికులపై అదనంగా భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యనమల జానమ్మ, మండల అధ్యక్షురాలు పాటి కష్ణమ్మ అధ్యక్షురాలు చింత సంగత, బత్తుల సునీత, చింత మంగ, సాతిర్ అండాలు, వంటెపాక కళమ్మ, కల్లూరు అండాలు, బుల్లు పార్వతమ్మ, శ్రీపతి వరమ, ఎం లక్ష్మమ్మ, పట్ల వసంత తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం

*చిట్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిటి వరమని నకరికల్ శాసన సభ్యుడు వేముల వీరేశం అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు మంజూరైన 25 లక్షల 2000 చెక్కులను పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా నిర్వహిస్తున్న వార్షికోత్సవంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తమది మాటలు ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. తాసిల్దార్ కృష్ణా నాయక్, ఎంపీడీవో జయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వెల్మినేడు సింగిల్విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, దేవనక పెద్దలు మేడిశెట్టి ఉమాశంకర్ , కాటం వెంకన్న, బట్టు ఐలేష్, అంతటి నరసింహ, జంపాల వెంకన్న, నీలకంఠం లింగస్వామి, మెట్టు మనోహర్, రేముడాల మధు తదితరులున్నారు.

# పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

*చిట్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త*



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖాధి కారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిపిన ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయం యల్ డి ఏ వరలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి ఆవుల అనసూయ, మేడి హంస, నాయకులు నోముల విజయ, గోలి అరుణ, జోగు పార్వతమ్మ,చేగూరి కవిత, మేడి శ్రీ లత, కళమ్మ, పుష్పలత, అండాలు, శోభ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించిన మాల నాయకులు



**కేతేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:** డిసెంబర్ 1తేదిన హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కేతేపల్లి మండల తుంగతుర్తి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు నాయకులు ఆవిష్కరించడం జరిగింది. 1వ తేదిన జరిగే సింహగర్జనకు ప్రతి కుటుంబ నుండి ఒక్కొక్కరు చొప్పున వచ్చి సభను విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా చూపించాలని, మన పిల్లల భవిష్యత్తు కోసం భావితరాల కోసం జరుగుతున్న ఈ సంగ్రామంలో అంబేద్కర్ వారసులు, మేధావులు యువత రాజకీయ పార్టీలకు అతీతంగా వివిధసంఘాల నేతలు, అంబేద్కర్ యువజన సంఘాలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెరుగుమల్ల అంజి బిక్షం, గాదరి జంపన్న, బొప్పని జానయ్య, మెరుగుమల్ల ముక్కంటి గండమల్ల వీరయ్య, సోమయ్య, కుకుట్ల నాగయ్య, ఇట్టమల్ల నాగయ్య, కుకుట్ల భిక్షం, కుకుట్ల నాగమణి, కుకుట్ల నర్సమ్మ, కురుమళ్ళ వినోద తదితరులు పాల్గొన్నారు.




# రైతును రాజు చేయడమే ప్రభుత్వం ధ్యేయం

డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

**చిట్యాల రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం మూడురోజుల పాటు నిర్వహించే రైతు పండుగ వేడుకలను చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీఏసీఎస్ పరిధిలోని 243 మంది రైతులకు రూ. 1.31కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రం ద్వారా 442 మంది రైతుల నుండి 31599.20 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేసి, రూ. 6.16 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లు విక్రయించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 500ల బోనస్ కూడా ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు సంతోషించారు. పీఏసీఎస్ సీఈవో దంటిక రాజమల్లయ్య మాడ్లాడుతూ రైతుల సంతోషమే నిజమైన పండుగ అని వ్యవసాయ సాగుతో రైతులందరూ శాంతోషంగా ఉండాల్లన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రైతులు ఆనందోత్సాహలతో సాగు చేసుకోవాలన్నారు.

# శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 29*



నకిరేకల్ మున్సిపల్ పరిధిలో గల పెద్ద చెరువు ప్రక్కన పన్నాలగూడెంలో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ప్రసాద్ ఉడిపి హోటల్ యజమాని మాజీ గురు స్వామి మారి డి చంద్రశేఖర్ శెట్టి ప్రేమ దంపతులు అయ్యప్ప భక్తులకు అండదానం చేశారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రఘునందన్ రెడ్డి గురు స్వాములు శేషరాజుపల్లి వీరస్వామి సంజీవరెడ్డి స్వామి నడికుడి సైదులు స్వామి దేవరశెట్టి శ్రీనివాస్ స్వామి యాదగిరి స్వామి గోపిశెట్టి గిరి స్వామి దయాకర్ స్వామి లక్ష్మీకాంత స్వామి కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్ స్వామి సురేష్ స్వామి చింతల్ యాదయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

# బాలికలు ఉన్నత పాఠశాల అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజులు సుకన్య శ్రీనివాస్



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 29** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ లో ఉన్న బాలికల ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని స్కూల్ ప్రధానో పాధ్యాయురాలని అంగన్వాడీ టీచర్ను కోరిన తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నకరికల్లు మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్ కమల ఆయమ్మ లలిత పేరెంట్స్ తదితరులు ఉన్నారు

# చెన్నై అంతర్జాతీయ బౌద్ధ సదస్సును ఆకట్టుకున్న బుద్ధవనంపై ప్రసంగం

డా. ఈమని శివనాగిరెడ్డి, కన్సెల్టెంట్, బుద్ధవనం

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 29** చెన్నై / హైదరాబాదు / నందికొండ, నవంబర్, 29: చెన్నైలోని సెయింట్ థామస్ మోంట్‌లో జరిగిన అంతర్జాతీయ బౌద్ధ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం, నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టుపై చేసిన పరవ్‌పాయింట్ ప్రజంటేషను సబికులను ఆకట్టుకొందని, బుద్ధవనం ప్రాజెక్టు బుద్ధిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సెల్టెంట్, డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఆఫ్ ఎంగేజ్డ్ బుద్ధిస్ట్ నెట్‌వర్క్, తమిళ్ బుద్ధిస్ట్ సొసైటీ ˇబుద్ధిస్ట్ హెరిటేజ్ టు వర్ల్డ్ ఇంక్లూజివ్ సొసైటీస్ అన్న అంశంపై నిర్వహిస్తున్న 21వ ద్వైవార్షిక సమావేశంలో శుక్రవారం నాడు, ఆయన ముఖ్య అతిథిగా హాజరై, బుద్ధవనం ప్రత్యేకతలపై ప్రసంగించారు. ఆ ప్రసంగంలో నాగార్జునకొండ చరిత్ర, ఆచార్య నాగార్జునుని రచనలు, తెలంగాణాలో బౌద్ధ ధర్మవ్యాప్తి, స్థావరాలపై



వివరించారు. శ్రీలంక, మయన్మార్, థాయ్‌లాండ్, కొరియా, జపాన్ నుంచి సదస్సుకు హాజరైన బౌద్ధ భిక్షువులు, భిక్షుణీలు, బుద్ధవనాన్ని సందర్శించ టానికి ఆసక్తి చూపారని, వారందరికీ బుద్ధవనం బ్రోచర్లను బహూకరించినట్లు శివనాగిరెడ్డి చెప్పారు. తరువాత నిర్వాహకుల తరఫున గౌతమ్‌ప్రభు, విజయన్, బుద్ధవనంపై ప్రసంగకర్త, బౌద్ధ పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డిని బౌద్ధ పద్ధతిలో సత్కరించారు.

# 154 సర్వే నెంబర్‌లో భూములను పరిశీలించిన ఆర్డీవో

***చింతపల్లి,29నవంబర్,ప్రభాతవార్త:***

ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములతోపాటు ఇండ్లను కోల్పోయిన వారికి పునరావాసం కింద మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్‌లో పునరావాసం కల్పించేందుకు ఏర్పాటర్లను ముమ్మరం చేస్తుంది. శుక్రవారం పురావాస కేంద్రంలోని భూములను దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా దేవరకొండ మండలం ఎల్లారెడ్డిబావి, నాంపల్లి మండలంలోని లక్ష్మణాపురం, చింతపల్లి మండలం ఈదులగండి గ్రామాలలో భూములు, ఇండ్లు కోల్పోయిన రైతులకు మండల కేంద్రంలో పునరావాసం కల్పించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో లబ్దిదారులకు పట్టాలు పంపిణి చేయడంతోపాటు త్రాగునీరు, రోడ్ల సదుపాయాలు, విద్య, అంగన్వాడీ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, 154 సర్వే నెంబర్‌లో పాత పహానీల ప్రకారం లబ్దిదారులను రెవెన్యూ అధికారులు ఎంపిక చేయడంతో ,రెవెన్యూ అధికారులను సర్వే చేయనీయకుండా అడ్డుకున్నారు. ప్రస్తుతం భూములు కొనుగోలు చేసిన రైతులు భూమిపై కబ్జాలో ఉండటంతో రెవెన్యూ



అధికారులు పాతవారికి చెక్కులు మంజూరు చేయడం జరిగింది. దీంతో భూమి చదును చేస్తున్న వాహనాలను రైతులు అడ్డుకొవని రెవెన్యూ అధికారులను మాకు పరిహారం అందించేవరకు భూముల వద్దకు రావద్దని ఆర్డీవోకు విన్నవించుకున్నారు. దీనికి స్పందించిన ఆర్డీవో లబ్దిదారులకు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఆర్ఐ సునీత, సర్వేయర్ రతన్‌లాల్‌తోపాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# సన్నధాన్యానికి రైతు ఖాతాలో బోనస్ జమ

: డీఎస్ఓ వెంకటేశ్వర్లు



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 29:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ రూపంలో 2 కోట్ల 77 లక్షల నగదు రైతు ఖాతాలో జమ అయిందని డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆలియా వ్యవసాయ మార్కెట్ లోని పిఎసిఎస్ కొత్తపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే 2,303 మంది రైతుల నుంచి 11,424 మెట్రిక్ టన్నుల సన్నధాన్యాన్ని కొనుగోలు చేశామని, సన్న ధాన్యం కోసం 12.85 కోట్ల నగదు చెల్లించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర 2,320తో పాటు అదనంగా సన్నధాన్యం కోసం 500 బోనస్ కూడా పొందాలని కోరారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని ప్రభుత్వం ఎంత సన్నధాన్యమైనా కొనడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కొన్న సన్నధాన్యానికి ప్రతి రైతుకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు దొడ్డు ధాన్యం 1,66,789 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 29,256 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామని ఇప్పటివరకు 340 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించినట్లు తెలిపారు. ధాన్య విక్రయించిన రెండు, మూడు రోజుల్లోనే రైతులకు నగదు జమవుతుందన్నారు. సన్నధాన్యం కొనుగోలులో బస్తాకు మార్క్, దారానికి మార్క్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు అను కూలంగా లేనందున ఐకెపి, పిఎసిఎస్ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి ముమ్మరంగా ధాన్యం కొనుగోలును నిర్వహించాలన్నారు. అదేవిధంగా రైతులకు కావలసిన కార్పన్లను మార్కెటింగ్ శాఖ ద్వారా సమకూర్చాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిని కోరారు. అంతకుముందు నిడమనూరు మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. వారి వెంట డిఎం హరీష్, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోల్ యాదగిరి, సీఈఓ లు సత్యం, జానయ్య, నులక వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

***అనంతగిరి నవంబర్ 29 (ప్రభాత వార్త):***

రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని దళారుల నుండి విముక్తి పొందాలని తహశీల్దార్ హిమబిందు రైతులను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపి సబ్ సెంటర్ ను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందు మాట్లాడుతూ రైతులు దళారుల మాటలకు మోసపోవద్దని, తెలంగాణ ప్రభుత్వం ఈ దఫా సన్న రకాలకు బోనస్ గా క్వింటాల్ కు రూ.500 లు ఇవ్వనుంది అని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అన్వేష్, సీసీ యేసు, అమీనాబాద్ వివోఏ శైలజ, ఐకెపి నిర్వాహకులు పండుగ శైలజ, ఇరుగు భారతమ్మ, రైతులు కొల్లుసుబ్బారావు, గద్దె రామారావు, గుండ్లపల్లి వెంకన్న, కంటు కిష్టయ్య, వేముల పుల్లయ్య, బుర్రా పెదవెంకన్న, చుండూరు సాంబశివరావు, తెలగపల్లి సత్యనారాయణ, చింతకాయల కొండయ్య, రేవూరి కొండయ్య, బుర్రా మోహన్ రావు, అల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# ధాన్యం కొనుగోలు పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాటి

***నిడమనూర్ నవంబర్29 ప్రభాతవార్త***




నిడమనూరు మండలంలో పిఎసిఎస్ నిడమనూరు వేంపాడు గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం గురించి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల గురించి వివరించారు. రైతులు సకాలంలో వడ్లు తడవకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులు సమయ పాలన పాటించి త్వరగా రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య సీఈఓ బుచ్చలజానయ్య, పిఎసిఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నిడమనూరు కస్తూరి గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాటి

***నిడమనూర్ నవంబర్29 ప్రభాతవార్త***



నిడమనూరు మండలంలోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల నేను తప్పనిసరిగా మెనూ తప్పని సరిగా పాటించాలని నాణ్యమైన ఆహారం, పాలు, గుడ్లు కూర గాయలు, సరియైన వేలకు అందించాలని ఉపాధ్యాయిని లు సమయపాలన పాటించాలని వారి ఆహార పదార్థాలు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వారితోపాటు తహసిల్దార్ కృష్ణయ్య స్పెషల్ ఆఫీసర్, సి ఆర్ టీ లు పాల్గొన్నారు.

# బోయ బాబీ రెడ్డి మృతి బాధాకరం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి 29నవంబర్ ప్రభాతవార్త:** గుడి పల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బోయ బాబీ రెడ్డి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం సింగరాజుపల్లి గ్రామంలో బాబీ రెడ్డి మృతి దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాబీ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బాబీ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాబీ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, మద సుధాకర్ గౌడ్, ఎర్ర యాదగిరి, వంగల కృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు



# అమరవీరుల బలిదానం ఫలితంగానే తెలంగాణ ఏర్పాటు ..

## దీక్ష దివాస్ ఇంచార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

*భువనగిరి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘంగా 14 సంవత్సరాలు ఉద్యమాలు చేసిన అమరవీరుల బలిదానం ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని దీక్ష దివస్ ఇన్చార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ని ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దీక్ష దివాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 సంవత్సరంలో నవంబర్ 29న దీక్ష దివాస్ లో పాల్గొనడానికి కరీంనగర్ నుంచి బయలుదేరిన ఆయనను ఆరెస్ట్ చేసి ఖమ్మం జైల్లో పెట్టడం వలన ఆయన ఆరోగ్యం క్షమించిందని, నిమ్స్ హాస్పటల్లో చేర్పించినప్పటికీ దీక్షను కొనసాగించగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమం కొనసాగించడంతో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేయడంతో దీక్షను విరమించారని తెలిపారు. 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కన్నతల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని , ప్రజలు ఓడించి కాంగ్రెస్ ను గెలిపించారని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అమలు కాని దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దీక్ష దివాస్ లో తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు పాల్గొని తెలంగాణ సమాజాన్ని మేలుకొల్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క హామీ నెరవేర్చడం లేదని అన్నారు. మహిళలకు 2500, విద్యార్థినులకు స్కూటీలు, రైతులకు7500 రైతుబంధు ఏమైందని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో సంవత్సరానికి రెండు సార్లు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో పడేటివని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్నప్పటికీ ఇంతవరకు రైతులకు రైతుబంధు జమ చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరగడం లేదని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయంలో మంజూరు చేసిన అభివృద్ధి పను లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతిని ధులు మళ్లీ ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్య్రకమ ంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనావత్ భిక్కు నాయక్, మండల పార్టీ అధ్య క్షుడు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు సుబ్బురు బీరు మల్లయ్య, ఆదినారాయణ, వివిధ మం డలాల అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ సం ఘాల నాయకులు మహిళా సంఘాల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# సురక్షితమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు


*భువనగిరి నవంబర్ 29 ప్రభాతవార్త:*

ఆరోగ్య కరమైన జీవన శైలిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ హాస్టల్ లోని విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతురావు ఆధ్వర్యంలో జిల్లాలోనే మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా గురుకుల పాఠశాలల హాస్టల్ లోని వార్డెన్లకు, వంట చేసే సిబ్బంది, సహాయ సిబ్బందికి చాగంటి ఆంజనేయులు, వివేక్ ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఎల్ ట్రైనిస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు .వంట చేసే విధానము, శుచి శుభ్రత, మరియు విద్యార్థులకు శుభ్రమైన ఆరోగ్య కరమైన ఆహారం అందించే విధానముపై ఫుడ్ సేఫ్టీ ఫాస్ట్ ట్రాక్ ట్రైనింగ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లోని విద్యార్థులకు , గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందించే ఆహారము శుభ్రమైనదిగా ఆరోగ్యకరమైనదిగా ఉండాలని సూచించారు. ఈ విషయాలలో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రైనీస్ చెప్పే విషయాలను శ్రద్ధగా విని పాటించాలని తెలియజేశారు. ట్రైనీలు మాట్లాడుతూ వంట చేయడానికి సేకరించే కూరగాయలు, ఆకుకూరలు, నూనె, పిండి, పప్పులు, మొదలైన ఆహార పదార్థాలు శుభ్రమైనవిగా ఆరోగ్యకరమైనవిగా ఉండేటట్లు చూసుకోవాలని, ఎక్స్ పైరీ డేట్లు చూసుకోవాలని నాణ్యత లోపం లేకుండా చూడాలని అన్నారు. వంట చేసే సామాగ్రిని శుభ్రంగా కడగాలని, తాగడానికి అందించే నీరు శుభ్రమైనదిగా ఉండేటట్లు చూసుకోవాలని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ కూడా చెక్ చేస్తూ ఉండాలని , వంటగది, భోజనశాల కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, ఈగలు, దోమలు, ఎలుకలు బొద్దింకలు వంటి కీటకాలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని, కూరగాయలకు గాలి వెలుతురు తాకేటట్లు ఉండాలని కుళ్ళిన కూరగాయలు ,ఆకుకూరలు వాడకూడదని వంట చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాళ్లకు గోర్లు, చేతులకు గోర్లు ఉండకూడదని వంట వండేటప్పుడు, వడ్డించేటప్పుడు తప్పకుండా చేతులు సబ్బు తో శుభ్రపరుచుకోవాలని అన్నారు. వంటగదిలో ఉన్నప్పుడు తలకు వస్త్రము (టోపి ) ధరించాలని చేతులకు గ్లౌజులు వేసు కోవాలని శుభ్రంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ , అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి , ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ , మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.





## భువనగిరి వార్త



# రైతుల కష్టాలు తీర్చిన కాంగ్రెస్ నాయకులు శ్యామ్ గౌడ్ బీబీనగర్

*నవంబర్ 29, ప్రభాతవార్త:*

మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు రోజులుగా రోడ్డు లేక పోవడంతో ఇబ్బందులకు



ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తమ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దానిపై స్పందించి తక్షణమే దాదాపు రెండు కిలోమీటర్ల మేరకు తన సొంత నిధులతో రోడ్డు కు మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు రోడ్డు బాగు చేసిన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ కు గ్రామస్తులు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో సామూహిక అన్నప్రాసన

*బీబీనగర్ నవంబర్ 29, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం



సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు వివిధ అంశాల పైన అంగన్వాడి టీచర్ శోభారాణి అవగాహన కల్పించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాతనే అన్నప్రాసన చేసి అదనపు ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా పద్మ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ ల కాపర్ వైర్ చోరీపై విచారణ

*గుండాల నవంబర్ 29 ప్రభాతవార్త:*

మండలంలోని వెల్మజాల గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మల్ల కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన సంఘటన పై విద్యుత్ శాఖ ఏఈ అంబాల నరసింహ లింగాల గణపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు .ఎఇ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దొంగతనం జరిగిన ప్రదేశము లింగాల గణపురం మండల పరిధిలో ఉన్నందున లింగాల గణపురం పోలీసులు పరిశీలించి విచారణ జరుగుతున్నట్లు తెలిపారు .లైన్ మెన్ శేఖర్ గ్రామస్తులు ఉన్నారు



## కళ్యాణ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామంలో ఉన్న శ్రీశ్రీలక్ష్మినర్సింహస్వామి దేవస్థానంలో శుక్రవారం జరిగిన స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవంలోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డులోని వెంకటేశ్వరదేవాలయంలో25వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాన్ని అవిష్కరణ చేశారు. నెల రోజుల పాటు అలయంలో జరిగే ధనుర్మాస వేడుకలను భక్తులు విజయవంతం చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు రుణాల్‌రెడ్డి, రవినాయక్‌తో పాటు గార్లపాటి శేఖర్‌రెడ్డి, కాసుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు చేరుకున్న డేటా ఎంట్రీ పనులు

### ఇంచార్జి ఎంపిడిఓ రమేష్

*మిర్యాలగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త*

సామాజిక న్యాయం కల్పనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, అర్థిక, విద్య, రాజకీయ, కుల గణన ఇంటింటి సర్వేలో భాగంగా సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రి చేసే ప్రక్రియ తుది దశకు చేరుకున్నట్లు మిర్యాలగూడ ఇంచార్జి ఎంపిడిఓ మాతంగి రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా అయన సహాయ గణాంకాధికారి పి.3రవీందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ మండలంలోని 46 గ్రామపంచాయతీలలోని 100 అవాసాలలో 181మంది ఎన్యుమరేటర్లు, 17మంది పర్యవేక్షకుల అధ్వర్యంలో ఈనెల 9 నుండి 18 వరకు ఇంటింటి సర్వేలో సేకరించిన సమగ్ర సమాచారాన్ని క్రోడికరించి అన్‌లైన్‌లోనిక్షిప్తం



చేసే ప్రక్రియ సుమారు 90శాతం పూర్తయినట్లు వారు తెలిపారు. పారదర్శకంగా చేపడుతున్న ఈ ప్రక్రియను ఈనెల 30 నాటికి పూర్తి చేయనున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో అర్‌డబ్ల్యుఎస్ ఎఇ మౌనిక, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జమాల్‌పాషా, జూనియర్ అసిస్టెంట్లు పోశయ్య, ఫేరోజ్, సిబ్బంది నాగేంద్రచారి,పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

### -మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి

*మిర్యాలగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త*

డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్య క్షులు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, తెలంగాణ వైస్‌చైర్మన్ తాళ్లపల్లి రవి అన్నారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు 59 కులాలు ఎవరి వాటా ఎంత తీసుకున్నారో సమగ్ర సర్వేలో నిజాయితీగా వెంపకరల్ డేటాను నిజాయితీ నిర్వహించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ పక్రియను వెంటనే నిలిపివేయాలని, 2014



నుండి నేటి వరకు గురుకులాల్లో ఓవర్సీస్, విద్యారంగాల్లో లబ్దిపొందినమాల మాదిగల ఉపకులాల వారీగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పని నగేష్, నాగటి జోసఫ్, తాళ్లపల్లి సురేష్, కరుణాకర్, నాగయ్య, వీరు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం బీసీలకు పదవులు కేటాయించాలి

*మిర్యాలగూడ నవంబర్ 29 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పోస్టులలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు 60 శాతం పదవులు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గాంధీభవన్లో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి వినతి పత్రం అందజేశారు. .ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పదవులలో నామినేటెడ్ పోస్టులను రెండు శాతం ఉన్నటువంటి రెడ్లకు అత్యధిక పదవులు ఇస్తూ 60 శాతం ఉన్నటువంటి బీసీలకు కనీసం 10 శాతం పదవులు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు కనీసం నాలుగు మంత్రిత్వ శాఖలు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో బీసీలలో అత్యధిక జనాభా ఉన్న యాదవులు,ముదిరాజులు, మున్నూరు కాపులు, పద్మశాలీలకు మంత్రివర్గ స్థానాల.కార్పొరేషన్ చైర్మన్ లను కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని పిసిసి అధ్యక్షులు గారిని కోరిన వెంటనే స్పందించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో మాట్లాడి త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో. నామినేటెడ్ పదవుల్లో, పార్టీ పదవుల్లో బీసీలకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బకాంగ్రెస్ పార్టీ జిల్లా స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, వినయ్ కుమార్, విష్ణు గౌడ్, కళ్యాణ్, మధు, విక్రమ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టి గురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

### హాస్టల్ వార్డెన్ కు షోకాజ్ నోటీస్

*మిర్యాలగూడ, నవంబర్ 29,( ప్రభాతవార్త*

విధుల్లో నిర్లక్ష్యం, అపరిశుభ్రమైన వంట పాత్రల వినియోగంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కవితను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గురుకులంలోని హాస్టల్ వార్డెన్ షేక్ నసీర్ బేగం కు షోకాజ్ నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా డి సి ఓ లక్ష్మయ్య మాట్లాడుతూ గురువారం ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్ వంట పాత్రలు అపరిశుభ్రంగా ఉండటం, కళాశాల లో పారిశుద్ధం లోపించటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ప్రిన్సిపాల్ కవితను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు అందజేశామని, ప్రిన్సిపల్ గా నాగవసంతకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

## సీలింగ్ భూమికి హద్దులు

*మిర్యాలగూడ. నవంబర్ 29 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం పరిధిలోని 60, 61 సర్వే నెంబర్లలో ఉన్న సీలింగ్ భూమిని శుక్రవారం మిర్యాలగూడ తహసీల్దార్ పరిశీలించారు. మండల సర్వేయర్ ఖాద్రి రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆయా సర్వే నెంబర్లలో ఉన్న నిర్మానాలు ఖాళీ ప్రదేశాల ను గుర్తించి నివేదిక రూపొందించడం తో పాటు ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.






## రైతుల సేవలో సహకార సంఘాలు

### -ఫాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్

*మిర్యాలగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త*



రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న ధాన్యం బోనస్‌తో కొనుగోలుచేయడం అభినందనీయమని మిర్యాలగూడ ఫాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లోభాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతుల పండుగను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఫాక్స్ కార్యాలయంలో నిర్వహించినసమావేశంలో అయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ పథకం కింద తమ సహకార సంఘం పరిధిలో 652 మంది రైతులకు రూ.3,68,06,930రుణమాఫీ వర్తించిందని, ఇంకా 445 మందికి రుణమాఫీ వర్తించాల్సి ఉందన్నారు. అదే విధంగా సన్న రకం ధాన్యం కొనుగోళ్లలో భాగంగా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం రూ.2,320 మద్దతులతో పాటు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందన్నారు. రైతు పండుగలురైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ భాణోతు కృష్ణ, సీఈఓ మచ్చా లచ్చయ్య, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతలు ముందుకు రావాలి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



పేద విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన, నైతిక విలువలతో కూడిన ఉచిత విద్య నందించే ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతలు ముందుకు రావాలని నీలాయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రావు కోరారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి విద్యార్థిని,విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుశిక్షితులైన ఉపాధ్యాయులు గుణాత్మకమైన విద్యనందిస్తున్నారని, ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, ఏకరూప దుస్తుల పంపిణీ తదితర ప్రభుత్వ సౌకర్యాలను విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. చదువుతోపాటు, క్రీడలు, నైతిక విలువల పెంపు తదితర అంశాలలో విద్యార్థులను తీర్చిదిద్దరుతో పాటు వారి వ్యక్తిగత ఆరోగ్య ం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. దాత సురేష్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓపెన్" దరఖాస్తుల ఆహ్వానం

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ 10 ఇంటర్ ప్రవేశాల కొరకు ప్రత్యేక దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఉమ్మడి సైదిరెడ్డి, సహాయ కోఆర్డినేటర్ మాలోత్ దశరథ నాయక్ లు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఓపెన్ స్కూల్ ప్రాతిపదికన పదవ తరగతి ప్రవేశం కొరకు టి సి, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటోలు, ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉన్న ఓపెనింగ్ స్కూల్ సొసైటీలో ప్రవేశం కొరకు టెన్త్ మె మో,తదితర ధ్రువపత్రాలతో ఆసక్తి గల అభ్యర్థులు వచ్చే నెల 11 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కొరకు9849573645,8555917912 లను సంప్రదించాలన్నారు.

# గణితంలో మెళకువలతో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి

మోతె.. నవంబర్ 29 (ప్రభాతవార్త).

.గణితంలో విద్యార్థులు మెళకువలు నేర్చుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని మండల విద్యాధికారి కే గోపాల్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకుని విద్యార్థులకు మండల స్థాయి గణిత శాస్త్ర ప్రతిభ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా భాయ్, దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సురేష్ కుమార్ , తెలంగాణ గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల కోటేశ్వరరావు,



మండల శాఖ అధ్యక్షులు బి సుధీర్, వీరన్న, గణిత ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై అవగాహన

.నూతనకల్.. నవంబర్ 29 (ప్రభాతవార్త).

.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ లకు, ఆశా కార్యకర్తలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల రెండవ తారీఖు నుండి 15వ తారీకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఆశా కార్యకర్తలు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి, శరీరం పైన ఏమైనా స్పర్శ లేని మచ్చలు, మొద్దు బారిన మచ్చలు ఉన్నాయా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. మచ్చలు ఉన్న



వ్యక్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, సూపర్వైజర్ లు చిన్ని, శ్రీలక్ష్మి, హెల్త్ స్టాఫ్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలను తనిఖీ చేసిన (డిఆర్డిఓ )వై శేఖర్ రెడ్డి

మాడుగులపల్లి నవంబర్ 29 (ప్రభాత వార్త)



:మండలంలోని పాములపహాడ్ ఆగామోత్కూర్ ఇందిరా క్రాంతి పథకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డిఏ డి ఆర్ డి ఓ వై.శేఖర్ రెడ్డి విచ్చేసి అనంతరం బుక్స్ పరిశీలించారు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సబందిత మిల్లుల నుండి ట్రక్ చిట్స్ తెచ్చుకుని ట్యాబ్ ఎంట్రీ వంద శాతం పూర్తిచేసి రైతులకు ఎలాంటి జాప్యం కలగకుండా బిల్స్ పెట్టాలని కొనుగోలు కమిటీ సభ్యులకు ఆదేశించారు ఈకార్యక్రమంలో ఏపిఎం బాషపాక చంద్రశేఖర్ వివోఏలు పావని రేణుక మరియు వివో అధ్యక్షురాళ్లు మణెమ్మ సంధ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు

మిర్యాలగూడ. నవంబర్ 29.(ప్రభాతవార్త:

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 27 నుండి 28 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో మిర్యాలగూడ బధిరులఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డి అనసూయ( సీతక్క) ప్రారంభించిన ఈ క్రీడల్లో పదవ తరగతి విద్యార్థిని బి వరలక్ష్మి షాట్ పుట్, రన్నింగ్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు( బాలికల విభాగంలో), 9వ తరగతి విద్యార్థి కే సాత్విక్ క్యారం బోర్డులో ద్వితీయ బహుమతి ( బాలుర విభాగంలో ) సాధించగా వారికి దివ్యాంగుల సంచాలకులు బీ శైలజ బహుమతులు ప్రధానం చేశారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన ఎర్ర పహాడ్ నాయకులు.

.నూతనకల్.. నవంబర్ 29 (ప్రభాతవార్త).



.మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల పరిధిలోని ఎర్ర పహాడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, నాయకులు లింగాల వెంకన్న, సత్తయ్య, ఇరుగు వీరస్వామి, నారగాని ఏక స్వామి, చిర్ర శ్రీనాథ్, అనంతుల నాగలింగం, అనంతుల మహేష్, అవిలేని శంకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## గణిత పోటీ పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ

నాగారం నవంబర్ 29 (ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట ఈటూరు ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసునూరు ఆదర్శ పాఠశాలలో టిఎంఎఫ్ ఆధ్వర్యంలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారం తో శుక్రవారం నిర్వహించిన గణిత పోటీ పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ కనబరిచినారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి నట్టు సోనీ ప్రథమ బహుమతి ఎం ప్రశాంత్ ద్వితీయ బహుమతులకు ఎంపికయ్యారు. తెలంగాణ మోడల్ స్కూల్ మరియు గురుకుల పాఠశాల ల నుండి డి ప్రభుదాస్ ప్రథమ బహుమతి స్పందన ద్వితీయ బహుమతులకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ వాసం ప్రభాకర్ మాట్లాడుతూ పోటీ పరీక్షల ద్వారా విద్యార్థి నీ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చు అని అన్నారు. అనంతరం ప్రథమ ద్వితీయ బహుమతులకు ఎంపిక అయిన విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

తిరుమలగిరి నవంబర్ 29 (ప్రభాతవార్త).



రాష్ట్రంలో దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బిజెపి తలపెట్టిన ధర్నాకు పాల్గొనకుండా ముందస్తు జాగ్రత్తగా తిరుమలగిరి లో స్థానిక బిజెపి నాయకులను ముందస్తుగా శుక్రవారం నాడు అరెస్టు చేశారు ఈ సంఘటన పట్ల బీజేపీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై దీనదయాల్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు వేల్పుల బంగారు స్వామి ఉన్నారు తర్వాత సొంత పూజిపై పోలీసులు వదిలిపెట్టారు

## కళాజాత ప్రదర్శన.

...మోతె.. నవంబర్ 29 (ప్రభాతవార్త)..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, పనులను తెలియజేస్తూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రావిపహాడ్, సిరికొండ గ్రామాలలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళారూపాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేస్తున్న 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ , రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు వంటి అనేక రకాల అభివృద్ధి పథకాలను గురించి కళారూపాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నట్లు కళాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు బక్కయ్య, భూలక్ష్మి, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గద్దం ఉదయ్. వెన్నెల నాగరాజు. పాలకుర్తి శ్రీకాంత్. దప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. గజ్జి మంజుల. సిరిపొంగి రాధ. మల్లెపాక శిరీష .అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగను విజయవంతం చేయాలి

తిరుమలగిరి నవంబర్ 29 (ప్రభాతవార్త).

రైతు పండుగలు రైతులందరూ కలిసి విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఒక ప్రకటనలు తెలిపారు. నేడు తొండ రైతు వేదిక నందు రైతు పండుగ కార్యక్రమము మధ్యాహ్నం రెండు గంటల నుండి మహబూబ్నగర్ జిల్లాలో జరుగుతున్న ముఖ్యమంత్రి సందేశాన్ని రైతు వేదిక ద్వారా లైవ్ చూడవచ్చును కావున రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమాన్ని సెక్టర్ల వారీగా రైతులను సమీకరించి రైతు వేదికల వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఏమో తెలిపారు

## మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడివో

నాగారం నవంబర్ 29 (ప్రభాతవార్త



మండల పరిధిలోని పసునూరు తెలంగాణ మోడల్ స్కూల్ శుక్రవారం ఎంపీడీవో కరిమేటి మారయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు మెనూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం మోడల్ స్కూల్ లో ఉన్న బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి బొమ్మగాని హర్షవర్ధన్ ప్రిన్సిపాల్ బల్గూరి చంద్రబాబు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చు నాయక్ డాక్టర్ శ్రావణ్ హెల్త్ ఎడ్యుకేటర్ విమల ఏఎన్ఎం లక్ష్మీబాయి కేర్ టేకర్ లత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ గిరిప్రదక్షిణలో శుక్రవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షణ కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్లు సాగింది. ముందుగా దీపాలను వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ద్వారం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.



యాదగిరిశుడి జన్మ నక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్,యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, తెలంగాణ రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షుడుగా పుష్పగిరి ఏకగ్రీవం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షుడిగా పుష్పగిరి ని ఏకగ్రీవంగా ఎలక్ట్రాన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పల్లెపాటి భాస్కర్, కోశాధికారిగా గౌలికర్, భాను ప్రకాష్‌లు ఎన్నికయ్యారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షుడిగా గుండ్లపల్లి శ్రీరాం గౌడ్ ను,గౌరవ సలహాదారులుగా గుండ్ల వెంకటేష్ గౌడ్, మాటూరి ప్రభాకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టు సమస్యలపై పోరాడుతూ తమ హక్కులను సాధించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న వర్కింగ్ మీడియా సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీల బాలరాజు, ప్రకాష్ , మహేష్ సత్యం గౌడ్, పందిరి రమేష్, ఆయిలి కృష్ణ,మహేష్,మేకల రాజు సిద్ధిరాములు, రాజు,నరేష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులతో భయపడేది లేదు.

*ఆలేరు నవంబర్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బిజెపి పార్టీ చేస్తున్న కార్యక్రమాలను అడ్డుకునేందుకు బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే భయపడి లేదని బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు , అదేవిధంగా కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురై మృతి చెందిన విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా శుక్రవారం హైదరాబాద్ లోని దామోదరం సంక్షేమ భవన్ మాసబ్ ట్యాంక్ వద్ద బిజెపి పార్టీ తలపెట్టిన ధర్నాను అడ్డుకోవడానికి శుక్రవారం తెల్లవారుజామున ఆలేరు మండలంలోని బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి గౌడ్, గంగేష్ వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచారని అన్నారు. రైతులు మహిళలు నిరుద్యోగులు విద్యార్థులు సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను పక్కదో పట్టించేందుకే హైడ్రా అంటూ మూసి సుంద్రీకరణ అంటూ కాలయాపన చేస్తున్నారు. హామీలు అమలు చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మండల పట్టణ అధ్యక్షులతో పాటు జిల్లా నాయకులు కమిటీ కారి కృష్ణ, బందెల సుభాష్, తునికి దశరథ, ఐడియా శ్రీనివాస్, మండల నాయకులు వడ్డేమాన్ నరేందర్, సందీప్, వడ్డేపల్లి కిషన్, ఎగ్గిడి సంపత్ తదితరులున్నారు.

## రైతు పండుగకు తరలి వెళ్లిన రైతులు..

*ఆలేరు, నవంబర్ 29 ప్రభాతవార్త*

మహబూబ్నగర్ అమిస్తాపూర్ లో జరిగే రైతు పండుగలో భాగంగా రైతు సదస్సుకు పాల్గొనడానికి ఆలేరు మండల రైతులు వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ ప్రదర్శనలో భాగంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు లాభసాటి సాగు విధానాలు, వ్యవసాయంలో నూతన యాంత్రీకరణ, పాడి, పౌల్ట్రీ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ, మత్స్యశాఖ, ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ను సందర్శించారు



## మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట మండలం రామాజీపేట మధీర అహ్మానగర్‌లో శుక్రవారం మాలల సింహ గర్జన పోస్టర్ ను మాల సంఘం జిల్లా అధ్యక్షులు దొంత సత్యం,సభ్యులు ఆవిష్కరించారు.డిసెంబర్ 1 తారీఖున హైదారాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన కు మాలలు అధిక సంఖ్యలో పాల్గొన్ని సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మంచాల కిష్టయ్య, మంచాల శ్రీలత, మంచాల సత్తయ్య, నీలం నర్సయ్య, యాట నర్సింహులు, యాట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగునికి బ్యాటరీ సైకిల్ అందజేత

*తుర్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన గుండెబోయిన భద్రయ్యకు బ్యాటరీ సైకిల్ ను గ్రామానికి చెందిన బాలు యాదవ్, ప్రవీణ్ యాదవ్, సాయి యాదవ్, కుమార్ యాదవ్ ల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట బిక్షపతి, బొడ్డు బాల నరసింహ, కోట రమేష్, తునికి మధుకర్ ,మల్లెబోయిన శివ, గుండెబోయిన బాలరాజు, సిల్వేర్ నాగరాజు, గడ్డమీది శ్రీకాంత్, గుండెబోయిన భరత్ ,భూక్య శీను, కోట యాదగిరి, కోట నరసింహ, సిల్వేరు పెంటయ్య, కోట నాగరాజు, బాబురావు, గడ్డమీది కిష్టయ్య తదితరులు

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

*తుర్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త*



బిజెపి నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా, ఎస్టీ మోర్చా, ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంకు దామోదరం సంక్షేమ భవన్ దగ్గర నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో ఎస్టీ మోర్చా కోశాధికారి వాకుడోత్ సాయికుమార్, మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు ,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు మోహన్ నాయక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రాము నాయక్, మాడోదు భాస్కర్ నాయక్, వాకుడోత్ లక్ష్మణ్ లు ఉన్నారు

# యాదగిరి గుట్ట వార్త

## చేనేత వస్త్రకళ అద్భుతం అంటూ కితాబు

### -పోచంపల్లిలో విదేశీయుల పర్యటన

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*



చేనేత వస్త్రకళ అద్భుతం అంటూ విదేశీయులు కితాబు నిచ్చారు. ఇంగ్లాండ్ దేశానికి చెందిన ఎన్జీవోస్ 6 మంది భారతదేశ పర్యటనలో భాగంగా హైదరాబాదులోని హోప్ అనుబంధ సంస్థల మేరకు భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో చేనేత కార్మికుల నివాస గృహాలను శుక్రవారం సందర్శించడం జరిగింది. వారి యొక్క జీవన స్థితిగతులు చేనేత వస్త్ర తయారీలను పోగు నుంచి చీర ఎలా తయారు చేస్తారన్న ప్రక్రియను ప్రత్యక్షంగా తిలకించడం జరిగింది. అనంతరం వినోబాభావే విగ్రహాన్ని టూరిజం పార్క్ సందర్శించి ఇక్కడి యొక్క సాంస్కృతి సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఎండి రాహుల్ లూథర్, అయాన్, డానియల్, టీనా, లింజి, ప్రిన్స్ పాల్గొన్నారు

## తోపు గాని చెరువుకు ప్రభుత్వ విఫ్ బీర్ల ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తోపు గాని చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత కొద్దిరోజులుగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న జలయజ్ఞంలో భాగంగా సొంత నిధులతో ఓటీలు,డిపిలు, నిర్మాణం చేసిన తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు నిండి అలుగు పారడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి పూజలు నిర్వహించారు.

## ఆకట్టుకున్న ఆర్టీసీ డిపో వనభోజన మహోత్సవం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వీసీ అండ్ ఎండీ వీ.సీ.సజ్జనార్ సూచనల మేరకు శుక్రవారం యాదగిరిగుట్ట డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసం వనభోజనాలు కార్యక్రమాన్ని డిపోలో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులకు,వారి జీవిత భాగస్వాములకు డిపో ఆవరణలో వన భోజనాన్ని, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజి ఇంచార్జ్ హనుమా నాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్, జాకబ్, శ్రీనివాస్,డిపో ఉద్యోగులు వారి భాగస్వాములు పాల్గొన్నారు.




# వైభవంగా కార్తీక శుక్రవార అభిషేకములు, దీప ప్రార్ధనలు

*మేళ్లచెరువు నవంబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీవిజయ గణపతి ఆలయంలో కార్తీక శుక్రవార అభిషేకములు, దీప ప్రార్ధనలు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, కార్తీక దామోదరునికి ప్రత్యేక అభిషేకములు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,



చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలోగణిత ప్రతిభ పరీక్షలు

*నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాతవార్త*

తెలంగాణగణితఫోరం ఆధ్వర్యంలో గణిత మేధావి రామానుజన్ జయంతి "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం" సందర్భంగా నేరేడుచర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు గణితప్రతిభాపరీక్షను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు, ప్రతిభ పోటీ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ, ద్వితీయ స్థానాలను దిర్శించర్ల ఉన్నత పాఠశాల విద్యార్థినులు డి ప్రణవి ఈ లక్ష్మీ తేజశ్రీలు, తృతీయ స్థానాన్ని నేరేడుచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.కె నజీమా , తెలుగు మీడియం నుండి ప్రథమ ద్వితీయ స్థానాలను మేడారం ఉన్నతపాఠశాలవిద్యార్థినిలు ఎం శాలిని ఎల్ హారిక తృతీయ స్థానాన్ని దాచారం ఉన్నత పాఠశాల విద్యార్థిని పి సాత్విక సాధించగా వీరు డిసెంబర్ 11న కోదాడలో జరిగే జిల్లాస్థాయి ప్రతిభ




పోటీ పరీక్షల్లో పాల్గొంటారు. విజేతలకు మండల విద్యాధికారిపిసత్యనారాయణరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయుడుబట్టు మధు ప్రశంసా పత్రాలు, మోమెంటోలు అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల గణితఫోరం అధ్యక్షులు సురేందర్ కార్యదర్శి కె వెంకటేశ్వర్లురావు గణిత ఉపాధ్యాయులు కె వెంకటరెడ్డి సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఎం అశోక్ టి లక్ష్మీనరసింహారావు ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ నరసింహారావు బాలు యాదగిరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో దిర్శించర్ల పాఠశాలకు ద్వితీయ బహుమతి

*నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాతవార్త*

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల విద్యార్థులు జిల్లా రెండవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పుట్లూ రి సత్యనారాయణ రెడ్డి రెండవ ర్యాంక్ సాధించిన డి ప్రణవి ఎస్ కే ఆస్మా ఎస్ కే జయనాభి లను అభినందించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్టులో మండలంలో ఫస్ట్ జిల్లాలో సెకండ్ ర్యాంక్ సాధించడం విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగిందని భవిష్యత్తులో మంచి ర్యాంకులను సాధించాలని అన్నారు, నేడు జిల్లాస్థాయి గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షల్లో



మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించిన డి ప్రణవి ఈ లక్ష్మీ తేజశ్రీ లనుకూడాపాఠశాలప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి శ్రీదేవి వి శ్రీనివాసరావు జై శ్రీనివాస్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఏ అశోక్ కుమార్ ఎన్ విజయకుమార్ నూర్జహాన్ బి శ్రీనివాస్ సైదా బి జె శ్రీనివాస్ నెల్సన్ కృష్ణ పాల్గొన్నారు

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సన్మానిస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు

**ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.... హుజూర్ నగర్ డిగ్రీ కళాశాలను ఆదర్శ డిగ్రీ కళాశాలగా మారుస్తా.. విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యాబోధన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 29,*




హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి వాటి అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలను సందర్శించి, అధ్యాపకులు విద్యార్థులతో మాట్లాడి వాటి మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శ డిగ్రీ కళాశాల గా మార్చేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2014 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో అన్ని పోస్టులను మంజూరు చేసి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూనియర్,డిగ్రీ కళాశాలలు అభివృద్ధికి నోచుకోలేకపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కన్నా మెరుగైన సౌకర్యాలు,



మౌలిక వసతులతో పాటు సిబ్బందిని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో జూనియర్, డిగ్రీ కళాశాలలకు ఒక్కొక్క కళాశాలకు కోటి రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చానని కానీ కళాశాలలకు కావలసిన అదనపు తరగతి గదులు,ప్రాక్టికల్ ల్యాబ్స్, బెంచీలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేందుకు అవసరమైన అంచనాలను తయారు చేసి రెండు కళాశాలలకు కలిపి రూ10కోట్లవరకుత్వరలో మంజూరుచేస్తానన్నారు. నియోజకవర్గ విద్యార్థులకు ఈ కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తాన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్,జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు,మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, వైస్ ప్రిన్సిపాల్ సునంద,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,ఎరగాని నాగన్న గౌడ్, అరుణ్ కుమార్ దేశ్ముఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎస్కే సైదా, వల్లభాస్ కృష్ణ గౌడ్, రవి నాయక్,అధ్యాపకులు నగేష్, ప్రియాంక, లక్ష్మీనారాయణ, బాలరాజ్ నాగార్జున, వెంకన్న, శ్రీను, స్వాతి తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా ఉపయోగించుకోవాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

*మేళ్లచెరువు నవంబర్ 29 ప్రభాతవార్త*



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వివిధ గ్రామ పంచాయితీలో గల నర్సరీలను శుక్రవారం ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని రైతులంతా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులకు అసౌకర్యం జరగకుండా చూడాలని, రైతులకు న్యాయం జరగాలని కొనుగోలు కేంద్రాల బాధ్యులను కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 14 నర్సరీలు ఏర్పాటు చేశామని వారం రోజుల్లోపులో నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి కావాలని, విత్తనములు వేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సంరక్షులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ వారం రోజుల్లో పూర్తి చేయాలి

**- ఏపివో కన్నెకంటి శైలజ**




*మేళ్లచెరువు నవంబర్ 29 ప్రభాతవార్త*

మండలంలోని మంగలికుంటతండా, నల్లబండగూడెం, యతిరాజ పురంతండా, రామాపురం, రేవూరు గ్రామాల్లో నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాలను శుక్రవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏపివో కన్నెకంటి శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపివో మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామ పంచాయితీ ల పరిధిలో 14 నర్సరీలు ఏర్పాటు చేశామని, అన్ని నర్సరీల్లో వారం రోజుల్లోపులో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి విత్తనములు వేయాలని కోరారు. మండలంలోని అన్ని నర్సరీల్లో 1 లక్ష 48 వేల బ్యాగ్ ఫిల్లింగ్ చేయాలని, వెంటనే విత్తనములు వేయాలని, శ్రద్ధగా మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీల కార్యదర్శులు బాణోతు సునిత, బండి రామకృష్ణ, గోరుగంటి దీప్తి, దొంతగాని శ్యామ్‌కుమార్, కాంపాటి వెంకటేశ్వర్లుతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సంరక్షకులు, గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గోదాదేవికి కుంకుమ పూజ

*హుజూర్ నగర్ రూరల్, నవంబరు29, ప్రభాతవార్త :*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో స్వయం వెలిసిత శ్రీ ఆది వరాహలక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో కొలువై ఉన్న గోదాదేవి అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు . కార్తీకమాస చివరి శుక్రవారం కావటంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . అనంతరం గోపూజ జరిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు,కేసరి దేవేంద్రచారి దంపతులు, జనిగల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, ఈ వో ఎంపీ లక్ష్మణరావు,ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, కనకయ్య, ప్రభులింగం, నరసయ్య, ముదుంబై లక్ష్మి, అనసూర్యమ్మ, అరుణమ్మ, సావిత్రమ్మ, లక్ష్మి, నాగమణి, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కంబ్ క్రీడా పోటీల్లో ట్రినిటీ విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త

ఇటీవల కంకల్వకుర్తిలో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారు నిర్వహించిన అండర్ 14,17,19 బాల బాలికల మల్కంబ్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ట్రినిటీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎంఇఓ గురువారావు అభినందించారు. పాఠశాలకు చెందిన బాల బాలికలు అండర్-14 బాలికల విభాగం టీం ఛాంపియన్ షిప్‌లో రెండో స్థానం, అండర్-17 విభాగంలో రెండో స్థానం, అండర్-19 విభాగంలో మొదటి స్థానం కనపర్చారు. వ్యక్తిగత స్పర్ధల నందు బాలికల అండర్-14 విభాగంలో పాఠశాలకు చెందిన కె.అక్షిత మూడో స్థానంలో, బ్రౌన్జ్ అండర్-17 విభాగంలో ఎస్.లోహిత మూడో సాధనం, బ్రైన్జ్-19 బాలికల విభాగంలో ఎస్.లోహిత మూడో స్థానంలో బ్రౌన్జ్-19 బాలికల విభాగంలో ఎం.సహస్ర మొదటి స్థానం, బ్రౌన్జ్ అండర్-17 బాలుర విభాగంలో ఎస్.శ్రీహరిలు ఉత్తమ ప్రతిభ కనపర్చడం పట్ల ఎంఇఓ గురువారావు



అభినందించి మెడల్స్, ఛాంపియన్‌షిప్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పిఈటీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్‌జిఎఫ్ మండల అధ్యక్షులు బిక్కు నాయక్, ట్రినిటీ పాఠశాల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, కోచ్ గోపాల్, మహేష్, కిరణ్, సుమతి, కృష్ణమోహన్ తదితరులున్నారు.

## సిపిఐ శతాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భవించి వంద సం.రాలు పూర్తి అయిన సందర్భంగా గ్రామ గ్రామాన సిపిఐ ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం స్థానిక సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ నాటి దేశ స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు నేడు తెలంగాణ సాధన ఉద్యమాల వరకు నిత్యం ప్రజల పక్షాన నిల్చి అనేక ఉద్యమాలను నిర్వహించిన ఘనత సిపిఐకి




దక్కిందన్నారు. వందేళ్ల పండుగను గ్రామ గ్రామన నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, కొండూరి వెంకటేష్, రోహనగారి అంజయ్య, కాకి పాండు, టంగుటూరి రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్ యాదవ్, సింగపంగ బుచ్చయ్య, కుంటి పాపయ్య, కడవేరు కౌసల్య, దాసరి అయ్య తదితరులున్నారు.




## అయ్యప్ప స్వామి ఆలయానికి సీలింగ్ ఫ్యాన్ల అందజేత

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన హాల్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో తాను సొంత నిధుల నుంచి 4 సీలింగ్



ఫ్యాన్లను అందించినట్లు పట్టణానికి చెందిన గర్దాసు శ్రీనివాస్-వాణి దంపతులు శుక్రవారం ఆలయ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్-వాణి దంపతులను ఘనంగా సత్కరించారు. అదే విధంగా నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా చెరుకు శివకుమార్‌గౌడ్-పావని, కుమార్తె, కుమారులు ప్రణతిగౌడ్, నవనీత్‌కుమార్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, సుర్వి నర్సింహాగౌడ్, దేవరపల్లి గోవర్దన్‌రెడ్డి, బొడిగె బాలక్రిష్ణ, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, చింతల సుధాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కుంటల శశికాంత్, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి తదితరులున్నారు

## నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకుల అరెస్ట్

మాడుగులపల్లి,నవంబర్ 29 ప్రభాతవార్త :




ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ అసమానానికి నిదర్శనమని మాడుగులపల్లి మండల బీజేపీ అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహా అన్నారు. మసాబ్ ట్యాంక్ హైదరాబాద్‌లో గురుకుల విద్యార్థుల సమస్యలపై బిజెపి ఎస్సీ ,ఎస్టీ, ఓబీసీ మోర్చా నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులను ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలతో ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుక వినిపించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని మాట్లాడారు, నిరసనలు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉంటాయని, కానీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రయత్నాలను అడ్డుకోవడం ప్రభుత్వ పిరికి చర్య అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహా,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల శ్రీనివాస్,బీజేపీ బూత్ అధ్యక్షులు రాజవరపు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి

### తహశీల్దార్ కృష్ణ

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 29 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం తహశీల్దార్ మామిడి కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. స్టోర్‌లోని నిత్యవసర సరుకులు పప్పులు, ఉప్పులు, బియ్యం, కోడిగుడ్లు వాటి నాణ్యతలను పరిశీలించారు. భోజనం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి న బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు. ఈ విషయాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## రైతు వేడుకలకు తరలి రండి

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేడు మహబూబ్‌నగర్ అమీస్తాపూర్‌లో నిర్వహించే రైతుల పండుగకు వచ్చే రైతులు చౌటుప్పల్‌లోని ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉదయం 6 గంటలకు అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గల రైతులు స్వచ్ఛందంగా తరలి రావాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు కోరారు.

## ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీశ్రీ శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి 5వ వార్షిక కల్యాణోత్సవాలు శుక్రవారం ఉదయం ఆలయంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతిపూజ, స్వస్తి వాచనము, ధ్వజారోహణముతో వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఆలయంలో రుద్రహోమం నిర్వహించారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత నర్సింహా, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి, వనం హరిక్రిష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, నోముల శ్రీలత-రఘునాథ్, సూరెపల్లి లలిత, వేణు, శివ, బత్తుల యశ్వంత్, గోశిక పురుషోత్తం, గిరి, గోశిక ధనుంజయ్య, ఆలయ అర్చకులు గంజి నర్సింహులు, గంజి అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అందుబాటులో ఉన్న, ఎరువులు, విత్తనాలను వినియోగించుకోవాలి

మాడుగులపల్లి,నవంబర్ 29 ప్రభాత వార్త :

ఉమ్మడి వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లోఅందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని వేములపలి పీఏసీఎస్ చైర్మన్ జడ రాములు



యాదవ్ కోరారు. రైతులు తమ, తమ ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జీరాక్స్‌లను వెంట తెచ్చుకొని,ఎరువులు, విత్తనాలను తీసుకోవాలన్నారు. ఎరువుల వివరాలు ..యూరియా రూ. 266, డిఏపి రూ.1350, స్పిక్ 20:20:20 013 రూ.1160,ఐపిఎల్ 20:20:013 రూ.1090 ,14:35:14 రూ.1700, ఫోటాష్ (ఎమ్ఒపి) రూ.1550,జిప్సమ్ రూ.400 గాను, విత్తనాలు ఎంటీయు 1010(25 కిలోలు) రూ.995,కేఎన్ఎం 118 (25 కిలోలు)రూ.995 ధర ఉన్నటు, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

## రాష్ట్ర వికలాంగుల చైర్మన్ మంద కృష్ణ మాదిగపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

మాడుగులపల్లి,నవంబర్29 ప్రభాత వార్త :

వికలాంగుల హక్కుల కోసం, వారి పెన్షన్ పెంపుకై (ఎంఆర్‌పిఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వికలాంగుల కోసం పోరడుతుంటే వికలాంగు లను, వారి ఉద్యమాన్ని బిజేపికి తాకట్టు పెట్టాడంటూ మంద కృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ తక్షణమే క్షమాపణ



చెప్పాలని లేని పక్షంలో వికలాంగుల దినోత్సవం రోజున మంత్రుల ఇళ్లముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతామని మాడుగులపల్లి మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వీరబోయిన సైదులు యాదవ్ తెలిపారు

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా 9వ రోజు బల్లి మధుసూదన్-మరణమ్మ, కుమారుడు శివాజీ అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు.



ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు అశోక్‌గౌడ్, మహేష్‌గౌడ్, నర్సింహా, సతీష్‌గౌడ్, ఐ శ్రీనివాస్, నాగరాజు, మల్లేశం, రాజు, గణేష్, రాముగౌడ్, శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, రవి, శ్రీకాంత్, జగన్, రాకేష్, శేఖర్, శేఖర్‌రెడ్డి, శివ, శ్రావణ్, శ్రీకాంత్, రాజు, చింతకింది గణేష్ బోసు, నరేందర్ తదితరులున్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

## కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్

భువనగిరి రూరల్ నవంబర్ 29 (ప్రభాతవార్త) : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థినులకు శుక్రవారం భువనగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు హరిప్రియ నరసింహారావు ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినులను మరింత ప్రోత్సహించే విధంగా రోటరీ క్లబ్ వారు అందిస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అదేవిధంగా ఒక గ్రామీణ పాఠశాలను దత్తత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గవర్నర్ శరత్ బాబు,సైకిలు దాత జూలూరు కృష్ణమూర్తి, డిప్యూటీ గవర్నర్ ఎస్ నరసింహ యాదవ్, అసిస్టెంట్ గవర్నర్ వై వెంకట్ రెడ్డి, కోశాధికారి ఇటికాల దేవేంద్ర చారి, మాజీ అసిస్టెంట్ గవర్నర్ స్థాపక సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్,కాలేజీ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, మాజీ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి, పి లింగారెడ్డి, చెన్న లక్ష్మణ్, రోటేరియల్ అశోక్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, రోటరీ మాజీ అధ్యక్షులు గౌరవ రొటేరియన్లు కాలేజీ లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

## హుజూర్ నగర్ డిగ్రీ కళాశాలను ఆదర్శ డిగ్రీ కళాశాలగా మారుస్తా..

## విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యాబోధనే లక్ష్యం

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ టౌన్, ప్రభాతవార్త: హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి వాటి అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను సందర్శించి, అధ్యాపకులు విద్యార్థులతో మాట్లాడి వాటి మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శ డిగ్రీ కళాశాల గా మార్చేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2014 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో అన్ని పోస్టులను మంజూరు చేసి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూనియర్,డిగ్రీ కళాశాలలు అభివృద్ధికి నోచుకోలేకపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కన్నా మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతులతో పాటు సిబ్బందిని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో జూనియర్, డిగ్రీ కళాశాలలకు ఒక్కొక్క కళాశాలకు కోటి రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చానని కానీ కళాశాలలకు కావలసిన అదనపు తరగతి గదులు,ప్రాక్టికల్ ల్యాబ్స్, బెంచీలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేందుకు అవసరమైన అంచనాలను తయారు చేసి రెండు కళాశాలలకు కలిపి రూ 10 కోట్ల వరకు మంజూరు చేస్తా నన్నారు. నియోజకవర్గ విద్యార్థులకు ఈ కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్,జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు,మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, వైస్ ప్రిన్సిపాల్ సునంద అధ్యాపకులు నగేష్, ప్రియాంక, లక్ష్మీనారాయణ, బాలరాజ్ నాగార్జున, వెంకన్న పాల్గొన్నారు






# అయ్యప్ప పడి పూజ కార్యక్రమానికి

# భక్తులు తరలి రావాలి

చింతపల్లి,29నవంబర్,(ప్రభాతవార్త): అయ్యప్ప 18వ మహాపడి పూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని 18వ పాదం భజన గురుస్వామి గోవింద యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.చింతపల్లి మండల కేంద్రంలో డిసెంబర్ 8న సాయి సుమంగళి గార్డెన్స్ లో సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో గోవింద భారతమ్మ,నారయ్య దంపతుల కుటుంబ సభ్యులు సాయంత్రం 6 గంటలకు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం 108 కలశములతో అంగరంగవైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయ వీర్‌రెడ్డి అయ్యప్ప స్వామి, సాయి బాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ, గురు స్వా ములు చెనమోని రాములు, చిలువేరు చంద్ర మౌళి, చెట్లపల్లి ప్రసాద్,మొగిలి వుల్ల య్య, రావెళ్ల వెంక ట్రావు ,ప్రభాకర్‌రెడ్డి, ఈరటి యాదయ్య, వెన్నం శేఖర్,మేకల నరసింహ తోపాటు అయ్యప్ప స్వాము లు,అతిరథ మహారథులు పాల్గొంటున్నారని తెలిపారు.



# వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన

# న్యాయ సేవ కార్యదర్శి: మాధవి ల త

భువనగిరి రూరల్ నవంబర్ 29 (ప్రభాతవార్త): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు శుక్రవారం సంస్థ కార్యదర్శి



వి. మాధవిలత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలోని వసతులను పరిశీలించి మాట్లాడుతూ వృద్ధులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆశ్రమం నిర్వాహకులకు వసతుల లేమిపై తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో రామన్నపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షులు యం. ఎ. మజీద్, న్యాయ సహాయ న్యాయవాదులు మొగులయ్య, స్వామి, సత్తయ్య వృద్ధులకు పండ్లు పంపిణీ చేసారు.

# ఎమ్మార్పీఎస్

# నూతన మండల కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు, నవంబర్ 29 (ప్రభాత వార్త): అడ్డగూడూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని పట్టణ కేంద్రం



శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్లు కందుకూరి సోమన్న మాదిగ, బోడ సునీల్ మాదిగ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా సూరారం రాజు, ఉపాధ్యక్షులుగా మందుల జానీ, ప్రధాన కార్యదర్శిగా నరేష్, అధికార ప్రతినిధిగా పడమటి సతీష్, కార్యదర్శిగా జిల్లా రాకేష్ ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, చంద్రస్వామి, సతీష్ మహేందర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సుకు

# భారీగా తరలి వెళ్లిన అన్నదాతలు

చింతపల్లి,29నవంబర్,(ప్రభాతవార్త): మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్‌లో నిర్వహిస్తున్న రైతు సదస్సుకు మండలంలోని వివిధ గ్రామాల రైతులు శుక్రవారం తరలి వెళ్లారు. మండల వ్యవసాయశాఖ అధికారిని శ్రావణకుమారి ఆకుపచ్చ జెండా ఊపి రైతులు వెళుతున్న బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమిస్తాన్‌పూర్‌లో రాష్ట్ర స్థాయి రైతు సదస్సును నిర్వహించడం జరుగుతుందని ,ఈ సదస్సులో రైతులకు అవసరమైన 150 రకాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. వ్యవసాయానికి వినియోగించే అధునాతన పరికరాలను ప్రదర్శించడం జరుగుతుందని ఆమె తెలిపారు.రైతు సదస్సులో పాల్గొన్న రైతులకు అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన చేసుకోవడం సులభతరం అవుతుందని అన్నారు.అదేవిధంగా ఈ నెల 30వ తేదీన రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి చేసే ప్రసంగాన్ని వీడియోద్వారా వీక్షించడానికి రైతులు సాయంత్రం 4గంటలకు రైతువేదికవద్దకు రావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు నరసింహ, మధు,మౌనిక, ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాల విచిత్ర ఆరోపణలు

## లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన బి ఆర్ఎస్ ప్రభుత్వం ......

## యజ్ఞంలా హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్ధి .......

## ప్రభుత్వ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం .....

## .21 లక్షల మంది రైతులకు 18 వేలకోట్ల రూపాయల రుణమాఫీ .....

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాత వార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు విచిత్ర ఆరోపణలు చేస్తున్నాయని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాదఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు, ఆయన శుక్రవారం నేరేడుచర్లలో60 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అమృత పథకం అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిందని ఆరోపించారు, 21 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు, మిగిలిన రైతుల రుణమాఫీ కోసం 2700 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు, త్వరలో రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు, మూసి నది ప్రక్షాళన చేసి చేపట్టే అభివృద్ధి పనులను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని మూసి ప్రక్షాళనతో ఈ ప్రాంతానికి 2 టీఎంసీల నీరు అందుబాటులోకివస్తుందన్నారు, దేశంలో ఎక్కడ పండని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి దేశంలో రికార్డు సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు, దేశంలో ఏ ప్రాంతంలో జరిగిన విధంగా సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టిందని పేర్కొన్నారు, త్వరలో రేషన్ కార్డులు ఇండ్లు ఇస్తామని తెలిపారు, ఎస్స సి రిజర్వేషన్లను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేస్తామన్నారు, బిపిఎల్ కుటుంబాలకు 10 లక్షల వరకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు, లక్ష కోట్లు అప్పు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయిందని దీనిపై విచారణతర్వాతచర్యలుతీసుకుంటామన్నారు, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 11 నెలల లో గత పది సంవత్సరాల్లో జరగని విధంగా 10 రెట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు,తాను ఏ ప్రాంతంలో ఎక్కడ ఉన్నా హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధిని యజ్ఞంలా చేస్తున్నట్లు పేర్కొన్నారు,ప్రభుత్వ విద్యాలయాలను అభివృద్ధి చేసి ఎస్స సి. బీసీ. మైనార్టీ. అగ్రవర్ణాలలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయమని అన్నారు, హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 260 కోట్ల రూపాయలతో పంచాయతీ రహదారులను అభివృద్ధి చేసినట్లు వివరించారు, ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణంలో నాణ్యత లేకుండా నిర్మించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు, హుజూర్నగర్ నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని, లిఫ్టులను మరమ్మతులు చేపట్టినూరు శాతం ఆయకట్టుకు నీరందిస్తామని, నీటి వసతి ఉన్న చోట నూతన లిఫ్టు లు నిర్మిస్తామన్నారు, ప్రపంచస్థాయి విద్యను అందించడానికి గడ్డిపెల్లిలో 300 కోట్ల రూపాయలతో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు, అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని గజమాలతో సన్మానించారు, ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు బచ్చలకూరి ప్రకాష్, అలక సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లుబెల్లంకొండవిజయలక్ష్మినరసింహారావు , తాళ్ల సురేష్ రెడ్డి,మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, పాలకీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ సర్పంచ్ లు మాలోత్ మోతిలాల్, కట్ట రామారావు, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, సయ్యద్ బాషా, నూకల సుగుణమ్మ, కుంకు సులోచన, అమరవరపు లలిత, వేమూరి నాగవేణి, బైరెడ్డి జితేందర్ రెడ్డి, చలసాని ఫౌండేషన్ చైర్మన్ చలసాని రాజీవ్, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ వెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశట్ల రమేష్ బాబు, తహసిల్దార్ సురగిసైదులు, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్, పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# కస్తూర్బా గాంధీ భాలికల పాఠశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కలెక్టర్ త్రిపాఠి

*మాడుగులపల్లి, నవంబర్ 29 ప్రభాత వార్త :*

మాడుగులపల్లి మండలంలో ఉండాల్సిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ఇప్పటి వరకు సొంత భవనం లేక కొంత కాలం వేములపల్లిలో, మరి కొంత కాలం మిర్యాలగూడలలోని ప్రయివేటు అద్దె భవనాలలో నడిపిస్తున్న పరిస్థితుల దృష్ట్యా విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వీలైనంత త్వరగా వారికి సొంత భవనం, ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో ఎంఆర్వో పద్మ, ఎంపిడివో తిరుమల స్వామి,కుక్కడం కస్తూర్భా (ఎస్ఓ) వసంత కుమారి, ఆర్ఐ రేణుక, నాయకులు ఆర్‌సి రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రుద్రయాగ మహోత్సవం

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

హైద్రాబాద్ అల్కాపురి, ఆర్కే పురంలో గల విద్యాశక్తిపీఠం ఆధ్వర్యంలో కార్తీకమాస రుద్ర యాగ మహోత్సవంలో భాగంగా వేదపండితులచే మహర్యసపూర్వక రుద్రాబిషేకం, అన్నాభిషేకం శుక్రవారం వైభవోపేతంగా జరిగాయి. అనేకమంది భక్తులు శ్రీస్వామి వారి సేవలో పాల్గొని తరించారు. శ్రీవిద్యాశక్తిపీఠ వ్యవస్థాపకులు నారాయణం చక్రవర్తిశర్మ పర్యవేక్షణలో వైదిక ఆచార్యులుగా శనగల ఫణిశర్మ అర్చకులుగా వ్యవహరించారు. అర్చకుల మంత్రోచ్చరణాలకు భక్తులు తన్మయత్వంతో పులకరించి పోయారు. కార్యక్రమంలో వజ్జ సుధాకర్‌శర్మ, ఉప్పల అనిల్‌కుమార్ దంపతులు, హరిహర రుద్రవీణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్ వుప్పల బాలసుబ్రహ్మణ్యశర్మ, రాయప్రోలు రాఘవశర్మ, వినోద్‌గౌడ్ దంపతులు, క్రాంతి కిరణ్ దంపతులు, భవితమ్మ, కొణికి రాఘవేంద్రశర్మ, నాగార్జునశర్మ, రజని, యాంకర్ శిల్పికా, సాయికిరణ్‌శర్మ, తేజ, రాకేష్, సురేష్, లలిత, విజయ్, దుర్గ, మంజుల, శైలజ,లక్ష్మీకళ్యాణి, యమిజాల సుధ, సప్తపర్ణి గోశాల ప్రకాష్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి.

*పాలక వీడు:( నవంబర్29) ప్రభాతవార్త;*

జనవరి ఫిబ్రవరి లో గ్రామపంచాయతీ ఎన్నికలు ఉంటాయని కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాల్లో సర్పంచులను గెలిపించి క్లీన్ స్వీపు చేయాలని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలోని అలింగాపురం గ్రామంలో గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 18 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధితో పోల్చుకుంటే సంవత్సరంలోనే పదింతల అభివృద్ధి పనులు చేశానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలల లోనే 2000 కోట్లతో అభివృద్ధి నిధులు తెచ్చానని అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచుతానని అన్నారు. ఇప్పటివరకు 18వేల కోట్ల రుణమాఫీ ఇచ్చామని మిగిలిన రైతులకు రేపటి నుంచి మొదలుపెట్టి 15 రోజుల్లో రుణమాఫీ చేస్తామని అన్నారు. వచ్చే పంటకు రైతు భరోసా త్వరలోనే ఇస్తామని అన్నారు .ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే బాధ్యత మాది అన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,పది లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ , వరికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని అన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంటను రైతన్నలు పండించారని పండించిన ప్రతి గింజను ఈ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు .బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన బాధలో ఉండి పసలేని మాటలు మాట్లాడుతుందని వాటిని తెలంగాణ ప్రజలు పట్టించుకోరని అన్నారు .వరుసగా ఏడుసార్లు గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య గోపాల్, మోతిలాల్, బైరెడ్డి జితేందర్ రెడ్డి, సుబ్బారావు, నరసింహారావు , మధు నాయక్, నీ మా నాయక్ సుబ్బు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరైంది కాదు

గరిడేపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త

:డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మానవతారాయ్ కు నైతికతలేదని బిఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక గొప్ప ఆలోచన కలిగిన నాయకుడిని, గతం లో సెక్రటరీ గా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలను ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలు చాలా తక్కువగా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి వందల సంఖ్యలో నూతన వసతి గృహాలను మంజూరు చేయించారని తెలిపారు.



మైనారిటీ, బీసీ లకు కూడా వేరు వేరు హాస్టల్స్ ఉండేలా నూతన హాస్టల్స్ ను మంజూరు చేశారన్నారు. అలాంటి ప్రవీణ్ కుమార్ ను విమర్శించే ముందు నాయకులు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రవీణ్ కుమార్ పై విమర్శలు మానుకోవాలని లేని పక్షంలో గురుకుల పాఠశాలలో చదివే పిల్లల తల్లిదండ్రులే విమర్శలు చేసే నాయకులకు సమయం చూసి బుద్ధి చెప్తారని అన్నారు. సమావేశంలో బిఆర్ యస్ విద్యార్థి నాయకులు పల్లెపంగు నాగరాజు, షేక్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

## టైలర్ హసన్ మియా అకాల మరణం బాధాకరం

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,నవంబర్ 29



టైలర్ హసన్ మియా మరణం బాధాకరమని పట్టణ టైలర్స్ యూనియన్ అధ్యక్షులు బాజీవుల అన్నారు. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మాస్ టైలర్ షాపులో పనిచేసే పల్లవి టైలర్, పీస్ వర్కర్ కట్టర్ గా పనిచేసే హసన్ మియా మరణించడంతో ఆయన గురించి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన పార్థీవ దేహం పై టైలర్స్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ టైలర్స్ యూనియన్ అధ్యక్షులు బాజీ ఉల్లా మాట్లాడుతూ హసన్ మియా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ నాయకులు సతీష్, రామకృష్ణ, సత్యనారాయణ, డేవిడ్, పి. వెంకటేశ్వర్లు, రాము మీరా, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గరిడేపల్లి, నవంబర్ 29, ప్రభాత వార్త

:మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గరిడేపల్లి మండల విద్యాధికారి చత్రు నాయక్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని వంటగదిని తరగతి గదులను పరిశీలించి ఎక్కడైనా నీరు లీకేజ్ అవుతుందా అని పరిశీలించారు అనంతరం కొద్దిసేపు పదవ తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ ఏడాది జరిగే పరీక్షల్లో విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించాలని 70 శాతం మంది డిస్టెన్షన్ సాధించాలని



కోరారు ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, సిఆర్పీలు రామకృష్ణ, అశోక్ కుమార్, సి ఆర్ టి లు కల్పన, రమా, సుహాసిని తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

## డ్రమ్ సీడర్ తో రైతులకు ఎంతో మేలు

గరిడేపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త :



వరి పంటలో నాట్లు వేసే విధానంలో డ్రం సీడర్ను ఉపయోగించి నాటు వేసినట్లయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు తెలిపారు మండల కేంద్రమైన గరిడేపల్లిలో డ్రం సీడర్ ను ఉపయోగించి నాటు వేసే విధానాన్ని శుక్రవారం రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డ్రం సీడర్ ఉపయోగం పై రైతులకు అవగాహన కల్పించారు. డ్రం సీడర్ ను ఉపయోగించినట్లయితే కూలీల సంఖ్యను తగ్గించుకోవచ్చని అంతేకాకుండా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతంలో నాట్లు వేయవచ్చని తెలిపారు. దీంతో నాటు వేసే సమయంలో గింజలు దగ్గరగా ఉండకుండా సమానంగా ఉండే విధంగా వేసే అవకాశము ఉంటుందన్నారు. డ్రం లీడర్ లో 8 నుంచి 10 కేజీల విత్తనాలను వేయాలన్నారు. డ్రం సీడర్ ను ఉపయోగించడం ద్వారా ఏడు నుంచి పది రోజుల్లో త్వరితగతిన పరిపక్వం చెందుతుందన్నారు దీని ద్వారా మొక్క మొక్కకు అంతరం సమానంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు భావనా రెడ్డి, హర్షశ్రీ, అలేఖ్య, అక్షయ, అలియాభేగం, వర్షా రెడ్డి, తోపాటు రైతులు వెంకట్ రెడ్డి నాగయ్య సంజయ్ తదితరులు పాల్గొన్నారు

## సబ్ జైల్ ను పరిశీలించినఅడిషనల్ జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ ,

హుజూర్‌నగర్ టౌన్, ప్రభాతవార్త,నవంబర్ 29

హుజూర్ నగర్ సబ్ జైలును సూర్యాపేట జిల్లా రెండో అడిషనల్ జడ్జి డాక్టర్ ఎం శ్యాం శ్రీ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలనకొచ్చి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. జైలులోని భోజన శాల, స్టోర్ రూం, వంట గదిని, ఖైదీల గదుల తోపాటు జైలు ఆవరణ లోని పరిసరాల శుభ్రతను సునిశితంగా పరిశీలించారు. మెనూ ప్రకారం సమయానికి ఖైదీలకు టిఫిన్ మరియు భోజనం పెట్టాలని జైలు సిబ్బందికి సూచించారు. ఖైదీలు పరిశుభ్రతను పాటించాలని తెలుపుతూ, ఖైదీల ఆరోగ్యం గూర్చి అడిగి



తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి సత్యవతి, తాటి విజయభాస్కర్ రెడ్డి, శ్యాం కుమార్, సబ్ జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐలి) హుజూర్నగర్ కమిటీ ఎన్నిక

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 29

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐలి) హుజూర్నగర్ కమిటీ ఎన్నిక నిర్వహించారు . గౌరవ అధ్యక్షులుగా సాముల రామి రెడ్డి ,అధ్యక్షులుగా మామిడి వెంకయ్య, ఉపాధ్యక్షులుగా చక్రాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చెనగాని యాదగిరి గారు, సహాయ కార్యదర్శిగా సైదా హుస్సేన్, కోశాధికారిగా ధూళిపాల శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా నట్టే సత్యనారాయణసభ్యులుగా చక్రాల వెంకటేశ్వర్లు, కొట్టు సురేష్, రామినేని వెంకటేష్, ఆర్ రమణారెడ్డి, గొల్ల గోపు నవీన్, పచ్చిపాల గురుమూర్తి, భానోతు శ్రీను, గొట్టె ప్రశాంత్, బుడిగ నరేష్, ఎస్.కె నాగ పాషా గార్లని ఎన్నుకున్నారు.. అధ్యక్షుడు గా ఎన్నికైన మామిడి వెంకయ్య మాట్లాడుతూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ద్వితీయ మహాసభ నవంబర్ 30 నుండి డిసెంబర్ 1వ తేదీన హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సెమినార్, ప్రతినిధుల సభ ఉంటుందని ఈ మహాసభలో న్యాయవాదులకు సంబంధించిన అంశాలు, సమస్యల సాధన డిమాండ్లు సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐలి) తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.

## ఏడాదిలోపే అధికార కాంగ్రెస్ పై ప్రజల అసంతృప్తి :

రాజాపేట, నవంబర్ 29 ప్రభాతవార్త

ఎన్నికల హామీలు నెరవేర్చకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో రాజపేట మండలంలో ఏడాది పాలన గడవకముందే అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన ఎన్నికల ముందు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళనకు టిఆర్ఎస్ మద్దతు పలుకుతుందన్నారు. సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట మండలం సెక్రెటరీ జనరల్ సందిలా భాస్కర్ గౌడ్, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెదిద వీరేశం, ఎస్ఎస్సి సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకల జస్వంత్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భువనగిరిలో జరిగే దీక్షా దివస్ కు తరలి వెళ్లారు.



## ఎన్నికలు ఎప్పుడొచ్చినా స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే విజయం :

రాజాపేట, నవంబర్ 24 ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజాపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని మండల నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పథకాలు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కడతారని ఆయన జోస్యం చెప్పారు.

## డిప్యూటేషన్ పై భువనగిరికి బదిలీ

రాజాపేట, నవంబర్ 29ప్రభాతవార్త

రాజపేట మండలం, నేమిల పీ.హెచ్. సి సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఎంపీహెచ్ ఏ ( ఫిమేల్) సి. శారద ఇటీవల జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భువనగిరి దగ్గరగా ఉన్న ప్లేస్ కు డిప్యూటేషన్ కొరకు కలెక్టర్ కి వినతి పత్రం అందించగా, ఆమె వినతి మేరకు, పరిపాలన సౌలభ్యం కోసం వారిని భువనగిరి యు. పి. హెచ్. సి కు డెప్యూటేషన్ పై బదిలీ చేసారు .